సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శనివారం 21 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



చెన్నూరు మేజర్ న్యూస్ : మండలంలోని పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తుండగా సిబ్బందితో కలిసి మూడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టు కున్నట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. పెన్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోకీ తీసుకుని స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# గ్రామ స్థాయి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: చక్రాయపేట మండలం జిల్లా పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. నేరుసుపల్లె గ్రామ పంచాయతీలోని మూలపల్లి, గడ్డంవారిపల్లి, ఎర్రగుడి కల్లూరు పల్లి గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు ఉన్నాయని పాపాగ్ని నదిలో విద్యుత్ మోటార్లు కాలిపోవడం పట్టించుకోకపోవడం వల్ల త్రాగునీటి కొరత తలెత్తిందని ఆయా గ్రామాల సర్పంచులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ప్రతి గ్రామానికి త్రాగునీటి సమస్య గుర్తు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్సీ సూచించారు. అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి వేంపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ నాలుగు గ్రామాల్లో పర్మినెంట్ భవ నాలు లేవని మంజూరు చేయాల్సిందిగా కోరారు. ఎర్రగుడి కల్లూరుపల్లి గ్రా మాల్లో సోలార్ పేరుతో రైతుల భూములు లాక్కున్నారని పట్టా భూములు కూడా లాక్కోవడంతో క్రాప్ లోన్ తీసుకున్న రైతులు చేసుకోవ డానికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నారని సమస్యను పరిష్కరించాలని జెడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీకి విన్నవించారు. చక్రాయిపేట తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి రైతుల భూములు తిరిగి అప్పగించే ప్రయత్నం చేస్తానని తెలి పారు. చక్రాయపేట మండలం అత్యంత వెనుకబడిన మండలం కాబట్టి కరు వు మండలంగా ప్రతిపాదించలని జెడ్పీటీసీ కొరగా పై అధికారుల దృష్టికి తీసుకు వెల్లి కరువు మండలంగా ప్రకటించేలా చూడాలని అదికారులను కొరతామన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజల లో భాగంగా చేసిన మంచిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని మన మంచి ప్రభుత్వం కరపత్రాలు ఆవిష్కరించి ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో సోమశేఖర్, తహసిల్దార్ విజాయ కుమారి, జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచులు, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

# 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలన

## ఇది మంచి ప్రభుత్వం : బీటెక్ రవి

వార్త 5లో



## చిట్వేలి పోలీస్ రెవెన్యూ సిబ్బంది

# మెరుపు దాడిలో గంజాయి పట్టివేత

### సంఘవిద్రోహ చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం

### కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిట్వేలి ప్రాంతంలో గంజాయి సేవించడంతోపాటు గంజాయి మొక్కల పెంపకం కూడా జరుగుతుండడాన్ని అన్నమయ్య జిల్లా ఎస్ పిమరియు రాజంపేట, రైల్వే కోడూరు1. గార్ల ఆదేశాల మేరకు 18వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు గంజాయి మొక్కల పెంపకం, నిల్వ, రవాణా గురించి ఖచ్చితమైన సమాచారము మేరకు చిట్వేలి తహసిల్దార్ . వారి సిబ్బంది, చిట్వేలి పోలీస్ స్టేషన్ సిబ్బంది తో చిట్వేలి మండలం లోని చిట్వేలి నుండి కోడూరు కు పోవ ప్రధాన రహదారి నందు, నగిరిపాడు గొల్లపల్లి గ్రామ మలుపు వద్ద ఒక వ్యక్తి తన చేతిలో ఒక తెల్లటి సంచి తో నిలబడి ఉండి పోలీస్ మరియు రెవెన్యూ వారి రాకను చూసి పారిపోతుండగా అతన్ని పట్టుకొని పోలీస్ సిబ్బంది చుట్టూ ముట్టి పట్టుకొని అతని వద్ద ఉన్న గంజాయి ప్యాకెట్లను ను పంచయాతీ దార్ల సమక్షంలో స్వాదీన పర్చుకోవడమైనది, అతని తోట ప్రక్కన దాచి పెట్టిన గంజాయి కొమ్మలను స్వాదీనా పర్చుకోవడమైనది. వాటి విలువ మార్కెట్ రేటు ప్రకారం 16,250 ఉంటుంది గొల్లపల్లి గ్రామానికి చెందిన గంధం ప్రసాద్, 18వ తేదీన అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, ఈ రోజు 19వ తేదీన రిమాండు పెట్టడం జరుగుతుంది. అతని వద్ద నుంచి గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది చేయుచున్న యువతకు కౌన్సిలింగ్‌కు పంపడం జరుగుతుంది. అని సీఐ తెలియజేశారు ఎస్సై రఘురాం మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో జాగ్రత్తగా వ్యవహరించాలని వారి ప్రవర్తన నడవడికలో తేడాలో ఉన్నట్లయితే కచ్చితంగా తల్లిదండ్రులు సరైన కౌన్సిలింగ్ వారికి ఇప్పించాలని నేడు యువత చెడుమార్గంలోకి వెళ్లడానికి తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల అజాగ్రత్తగా ఉండడంకూడా కారణం వలసి వస్తుందని ఎందుకంటే చిట్వేలి ప్రాంత ఏరియాలో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ వదిలి కువైట్ దేశానికి వెళుతున్నారని వారు తమ తాతల దగ్గర ఉండడం వలన పిల్లలను సరైన క్రమశిక్షణలో పెంచలేక పిల్లలు పెద్దవారు మాట వినకుండా ఉండడం వలన మత్తు పదార్థాలకు ఎక్కువగా బానిస అవుతున్నారని అలా చేసి వారి జీవితాన్ని ప్రమాదం లోకి నెట్టుకోకుండా చూసుకోవాలని ఎస్సై కోరారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నాగరాజు మహేష్ మోహన్ పాల్గొన్నారు.

# ‘బాబు’ ప్రజా పాలనకి “వంద”నం

## తేదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, మేజర్ న్యూస్ అరాచక పాలనతొలగిపోయి అభివృద్ధి సంక్షేమ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవిర్భవించి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమానికి ప్రజలందరికీ సంక్షేమం అందించే విషయంలో “వంద” నాలు తెలియజేస్తున్నామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందునియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, ఆయన సమావేశమై ఈసందర్భంగా మాట్లాడుతూ పాలన అంటే ప్రజలపై భారాలు మోపకుండా వారికి సంక్షేమ అందజేస్తూ ప్రతి కుటుంబం బాధ్యతను ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని పాలన అందిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని 100 రోజుల పాలనలో ప్రణాళికలు సిద్ధం చేశామని అతి త్వరలోనే ఆంధ్రప్రదేశ్లో మొదలయ్యే సంక్షేమ ఫలితాలను దేశం మొత్తం అనుసరించేలా పాలన ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సిద్ధవటం, వీరబల్లి, మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, భానుగోపాల్ రాజు, మాజీ కళ్ళు గీత కార్మిక రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, బిజెపి నాయకులు చమర్తి మహేష్ రాజు,వినోద్ కుమార్ రాజు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్ మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్,మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, భాకరాపేట ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు, వీరబల్లి అమరేశ్వరరాజు, పార్ల మెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, జీ.వీ సుబ్బరాజు, నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వంద రోజులు పూర్తి చేసుకున్న మన మంచి ప్రభుత్వం



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ నందు కూటమి ప్రభుత్వము ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా మన మంచి ప్రభుత్వము కార్యక్రమమును శుక్రవారం యర్రగుంట్ల మండలము కోడూరు గ్రామ పంచాయతీ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమము నందు యర్రగుంట్ల మండల ప్రత్యేక అధికారి సురేష్ రెడ్డి , ఎంపీడీవో భాగ్య లక్ష్మి , గ్రామ సర్పంచు వాసుదేవ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి జగదీశ్వరి, పాల్గొన్నారు, వందరోజుల తెలుగుదేశం పార్టీ పరిపాలన గురించి ప్రజలకు వివరించారు. చంద్రబాబు ప్రభుత్వంలో పెన్షన్ల పెంపు అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది , గ్రామ స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏపీ వీఆర్ఏ రాష్ట్ర కార్యదర్శిగా హరికృష్ణ



బద్వేలు, మేజర్‌న్యూస్: ఎపి వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్రకార్యదర్శిగా బద్వేల్ మండలం రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ హరి కృష్ణనుఎన్నుకున్నట్లు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. ఈ నెల 17 వతేది అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గుర్రాల హరికృష్ణ గతంలో కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి గాను కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గానూ పనిచేసిన అనుభవం కలదని ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో మరింతగా పనిచేసేందుకు అసోసియేషన్ తరపున విఆర్ఎలకు సమస్యలు వచ్చినప్పుడు వారి తర పున నిలబడి పని చేయాలని ఆయన కోరారు. రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏలు ఒకవైపు ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు పేద ప్రజలకు నిరాశ్రయులకు సేవలు అందించడం గొప్ప విషయం అని ఆయన కొనియాడారు. నిరాశ్రయులైన ప్రజలకు సేవ చేయాలని సంకల్పించడం అందులోనూ వరద బాధితులకు అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం వీది వీధి తిరిగి బాధితులను గుర్తించి సహాయం అందించింది అన్నా .భవిష్యత్తులో వీఆర్ఏల యొక్క హక్కులు కొరకు. అభివృద్ధి. సంక్షేమం కోసం పోరా డాల అన్నా రు మరోవైపు ప్రజా సేవకు పునరంకితమై ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలబడి మరింతగా సేవ చేయా నీ ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్నుకోవడం పలువురు వీఆర్ఏలు సంఘ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య. రాష్ట్ర కార్యదర్శి కోడూరు పుల్లయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల నాగసుబ్బయ్య యాదవ్. షేక్ .బాషా. బాణాల శ్రీనివాసులు. గుర్రాల హరికృష్ణ రాయల్. లక్ష్మీ నరసయ్య. రమాదేవి. సుబ్బమ్మ.తదితరులు పాల్గొన్నారు

# ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే వరద చేతుల మీదుగా అన్నా క్యాంటీన్ ప్రారంభం



ప్రొద్దుటూరు రూరల్, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే చేతుల మీదుగా అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం జరిగింది. పేదవాడికి పట్టెడం అన్నం పెట్టడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నేడు ప్రొద్దుటూరులోని విజయ్ కుమార్ సర్కిల్ టిబి రోడ్డు నందు అన్న క్యాంటీన్ 5.రూపాయల భోజనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అనంతరం భోజనాల నాణ్యత పై అక్కడ భోజనం చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు . తెలుగుదేశం పార్టీ నాయకుడు బద్వేలు రవీంద్రారెడ్డి .వారి పెద్దనాన్న బద్వేలి రాఘవరెడ్డి .జ్ఞాపకార్థం నేడు 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య .మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి .కమిషనర్ రఘునాథరెడ్డి. పట్టణ అధ్యక్షుడు పీవీ సుధాకర్ రెడ్డి . మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు పెట్రోల్ బంకుకు రాజకీయ గ్రహణం విడిందోచ్

## సూర్య పత్రిక స్పందన

బద్వేలు, మేజర్‌న్యూస్: ప్రోటోకాల్ వివాదంతో కొద్దిరోజుల నుండిపెట్రోల్ బంక్ రాజకీయ గ్రహణం బట్టి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. ఈ విషయంపై నేటిసూర్యాపత్రిక లో పెట్రోల్ బంక్ కి రాజకీయ గ్రహణం వీడేనా అనే శీర్షిక ను ప్రచురించిన తర్వాత రాజకీయ నాయకులకు చలనం వచ్చినట్ల అయ్యింది. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మైదుకూరు రోడ్డు లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దాదాపుగా లక్షలరూపాయలతో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టారు . ప్రోటో కాలో వివాదంతో రాజకీయ గ్రహణం పట్టి నిరుపయోగంగా మారిన విషయం తెలిసిందే. లక్షల రూపాయలు వేచించి డీజిల్ పెట్రోల్ నిరుపయోగముగా ఉండడంవల్ల నష్టం వాటికి వెళుతుందని పెట్రో బంకు కంపెనీ అధికారులు కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలపగా ఆయన చొరవ తీసుకొని ప్రతిపక్ష అధికార పార్టీ నాయకులతో చర్చించి ఎట్టకేలకు గురువారం నాడు పెట్రోల్ బంక్ ను ప్రారంభించేందుకు సన్నాహాల్ చేశారు. అధికార పార్టీ నాయకులు చెప్పిన విధంగా తమ పార్టీ నాయకుల పేర్లను సూచించాలని తెలపడంతో మున్సిపల్ అధికారులు వారు చెప్పిన విధంగా ఆహ్వాన పత్రికలో అదేవిధంగా శిలాఫలకంలో ముద్రించడంతో ఈ వివాదానికి తెరపడింది. ఏది ఏమైనా అప్పటికి పెట్రోల్ బంక్ రాజకీయ గ్రహణం వీడి వాహనదారులకు పెట్రోల్ బంక్ అందుబాటు లోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జన విజ్ఞాన వేదిక పట్టణ గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి చిన్న సుబ్బారావు

బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణానికి చెందిన కొండపల్లి చిన్న సుబ్బారావు జన విజ్ఞాన వేదిక పట్టణ గౌరవ అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు . బద్వేల్ పట్టణ జన విజ్ఞాన వార్షిక మహాసభ ల కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట సుబ్బారెడ్డి జిల్లా కార్యదర్శి బాల చెన్నయ్య సీనియర్ నాయకుడు శ్రీరాములుఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకు ముఖి పోస్టర్లు ను విడుదల చేశామన్నారు . స్కూలు స్థాయి విద్యార్థులకు 25. 9 .24 తేదీన అదేవిధంగా మండల స్థాయి విద్యార్థులకు 1.10.24 తేదీన పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ల్ పట్టణ గౌరవ అధ్యక్షులుగా నియమించినందుకు జన విజ్ఞాన వేదిక సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏడి దేవ దత్త%శీ% జిల్లా గౌరవ సలహాదారు రామచంద్రారెడ్డి ఉపాధ్యా యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారనీ ఆయన అన్నారు.

# మినీ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసే నాధుడే లేడా..?

## మినీ అంగన్వాడి కేంద్రం టీచర్ కుటుంబానికి పరిమితం.?



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలోని మహబూబ్నగర్ మినీ అంగన్వాడి సెంటర్లో కేవలం నలుగురు విద్యార్థులు ఉన్నప్పటికీ శుక్రవారం వారిలో ఇద్దరు మాత్రమే హాజరయ్యారు.. అక్కడ మినీ అంగన్వాడి టీచర్ వారి పిల్లలు భర్త ఆ కేంద్రాన్ని ఒక నివాసంలా ఉపయోగించుకుంటున్నట్లు తెలుస్తోంది.. అంటే విద్యార్థులు లేని అంగన్వాడి కేంద్రాలను అధికారులు పర్యవేక్షించకపోవడంతోనే వారి ఇష్టానుసారంగా ఆ కేంద్రాలను ఉపయోగించుకుంటున్నారు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ అవి పూర్తిగా నిర్వీర్యం అయిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.. విద్యార్థులు లేకున్నా కేవలం అంగన్వాడీ టీచర్ వారి కుటుంబానికి ప్రభుత్వం నిధులు అందిస్తుందా అనే ఆరోపణలు బహిరంగంగా వినపడుతున్నాయి.. వారు నివాసంల ఉపయోగించుకుంటున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వివరించడంపై పలువురు మండిపడుతున్నారు.. మండల పరిధిలో తక్కువ శాతం పిల్లలు ఉన్న కేంద్రాలను అధికారులు పర్యవేక్షించకపోవడంతోని వారి ఇష్టానుసారంగా కేంద్రాలను ఉపయోగిస్తున్నారు.. మండల పరిధిలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి పిల్లలు లేని కేంద్రాలను మూసివేయాలని పలువురు కోరుతున్నారు.. ఈ విషయంపై అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..

# జేఎన్టీయూ కళాశాలలో స్వచ్ఛభారత్



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినాన్ని స్వచ్ఛభారత్ దినముగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నది. స్వచ్ఛభారత్ దినము సందర్భంగా స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత ప్రచార ఉద్యమమును 17 నుండి 2-10-2024 వరకు కొనసాగించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల జే ఎన్టీయూ కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరిగింది. స్వచ్ఛభారత్ ముఖ్య ఉద్దేశ్యము కళాశాల ఆవరణలలో, ఆలయ ఆవర ణలలో, పబ్లిక్ ఆవరణాలైన రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, మార్కెట్లు, జలాశయాలు మొదలైన ప్రదేశాలలో స్వచ్ఛందంగా ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేయడం. ఈ సందర్భంగా మొదటగా కళాశాల ఆవరణను ప్లాస్టిక్ రహితంగా శుభ్రపరచడం ముఖ్య ఉద్దేశంగా స్వచ్ఛభారత్‌ని నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ నిర్వహణ అధికారిని ప్రొఫెసర్ శేషమేశ్వరమ్మ మాట్లాడుతూ మొదటి నుండి కళాశాల స్వచ్ఛత పరిశుభ్రత పచ్చదనం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నప్పటికీ ప్రత్యేక ప్రచార ఉద్యమం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు అవగాహన కల్పించడం వారిని భాగస్వామ్యం చేయ డం ప్రస్తుత కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని వివరించారు. విద్యార్థులు భాగస్వాములు అయితేనే కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరుణకాంతి స్వచ్ఛతే దేయంగా కళాశాల ఆవరణను శుభ్రపరచాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణ కాంతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హైవేలో లారీలపై దాడులు

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని కొత్తపల్లె గ్రామ హైవే పై వెళుతున్న రెండు లారీల పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసినట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు, లారీలను అడ్డగించి, లారీల లోని డ్రైవర్లు క్లీనర్లు ను బెదిరించి వారి వద్ద నుంచి , ఇరవై వేలు నగదును లాక్కొని అలాగే ఒక వెండి ఉంగరం మూడు సెల్ ఫోన్లను లాక్కొని వెళ్ళినట్లు ముదునూరు సిఐ దస్తగిరి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పంచాయతీలో పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యం

### కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కురవంక పంచాయతీలో పచ్చదనం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం చేశారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ - 2024లో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. పంచాయతీ పరిధిలో మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటి పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పెంపొందిస్తున్నా మన్నారు. కాలుష్య రహిత పంచాయతీగా కురవంకను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. పంచాయతీ అభివృద్ధిలో అధికారుల సహకారం మరువలేనిదన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగ స్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షబానా, బోయపాటి మురళి,వార్డు మెంబర్ నాగరాజు, శీనా పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మదనపల్లె మున్సిపల్ ఆర్.వోగా విజయ కుమార్ బాధ్యతలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె మున్సిపల్ రెవెన్యూ ఆఫీసరుగా డోగుపర్తి విజయకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కమిషనర్ కే.ప్రమీలకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో గుడివాడ మున్సిపాలిటీలో ఆర్.వోగా విధులు నిర్వహించడం జరిగిందని, బదిలీపై అన్నమయ్య జిల్లా, మదనపల్లి మునిసిపాలిటీ రావడం జరిగిందన్నారు. మదనపల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి, మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారులతో కలిసి సమన్వయంతో ముందుకు సాగుతానని అన్నారు. నూతన ఆర్.వోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమారుకు కమిషనర్ కె.ప్రమీల, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కల పెంపకం అందరి బాధ్యత

### పిడి మద్దిలేటి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ సమాజంలోని ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలను పెంచేందుకు బాధ్యతలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ఉపాధి పీడీ మద్దిలేటి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలం లోని కొత్త కోడూరు సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణంలో మొక్కల పెంపకం అత్యంత కీలకమని రానున్న కాలంలో మొక్కలే ప్రాణదారమని వీటిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహనతో మొక్కలను పెంచాలని పిడి మద్దిలేటి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బిచంగల్ రాయుడు. హేమ్ రాజ్. నవీన్. సర్పంచి శివయ్య. రాజంపేట ఏపీ డి.ప్రతాప్. ఎంపీ డీవో జాషువా. ఏపీవో ఉమా మహేశ్వరరావు. ఈవో ప్రసాద రావు. సాయి ఆచారి. రామకృష్ణ. సురేష్. మాజీ జడ్పిటిసి రాజేశ్వరి. ప్రజలు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి నందు బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది నరేంద్ర మోడీ గారు జన్మదిన పుష్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సేవా పక్షోత్సవాలు లో భాగంగా నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు భారతదేశాన్ని కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దేశ మౌలిక వసతులు పెంపొందించడంలో ఆర్థికంగా ప్రపంచంలో ఐదో స్థానంలో భారతదేశాన్ని ఉంచడంలో 2,47కు భారత్ ప్రపంచంలో మూడవ అగ్రగామి దేశంగా ఉంచడానికి దీక్షిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ గారు జన్మదిన పురస్కరించుకొని వారి పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛభారత్ అమ్మ పేరుతో చెట్టు నాటడం వికలాంగులకు పరికరాలు పంచడం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందించి విషయమని వారన్నారు మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన కారణంగా సుమారు 60 యూనిట్ల బ్లడ్ను యువకులు డొనేట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్నెంట్ నాగేశ్వర రాజు బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రాంప్రసాద్ బిజెపి జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు మహిళా మోర్చా జిల్లాకా అధ్యక్షులు సునీత నారాయణ వర్మ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు బిజెపి నాయకులు పి నాగేశ్వరరావు సుబ్బారావు పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య చంద్ర తోట నగేష్ కళ్యాణ్ కళావతి ప్రభావతి పాల్గొన్నారు.

# బిఎస్పీ ర్యాలీపై కేసు నమోదు దళితుల అణచివేతలో భాగమే

### - బీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్



మదనపల్లె,మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి ఆధ్వర్యంలో పెరియార్ జయంతి సందర్భంగా చేపట్టిన ర్యాలీకి మొదట డిఎస్పి అనుమతి ఇచ్చి ర్యాలీ ప్రారంభమయ్యే ముందు అనుమతి రద్దు చేసి అనంతరం బిఎస్పీ నాయకుల పై కేసు నమోదు చేయడం దళితులను అవమానపరచడమేనని డీఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌతం కుమార్ మాట్లాడుతూ పెరియార్ లాంటి మహనీయుని జయంతిని జరుపుకుంటే కేసు నమోదు చేయడం అంటే టిడిపి ప్రభుత్వం, డిఎస్పి దళిత వ్యతిరేక విధానాలతో ముందుకు వెళుతూ, వారిని అణిచివేసే కుట్ర చేస్తున్నారన్నారు. మదనపల్లిలో ఊరేగిం పుల పేరుతో తెలుగుదేశం పార్టీ నాయకుల ఫోటోలు పెట్టుకుని గంటలకొద్దీ ఊరేగింపులు చేస్తూ ఉంటే కనపడని ట్రాఫిక్ ఈరోజు బిఎస్పీ తమ మహనీయులు జయంతులు జరుపుకోవడంతో వచ్చిందా అని దీనికి డిఎస్పి కొండయ్య నాయుడు సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల పైన విపరీతంగా దాడులు పెరిగిపోయాయని దానికి నిదర్శనం మదనపల్లి నియోజకవర్గంలో ఈ 30రోజుల్లో సుమారు 6 చోట్ల దళితులపైన దాడులు జరగడమేన న్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రమణ, బాలాజీ, గంగాధర్, చంద్ర, మల్లికార్జున, దంపెట్ల శివ, మహేష్, గూడుపల్లి శివ, అరుణ్, ప్రశాంత్, సంధ్య, కన్నయ్య, రెడ్డెప్ప, సారథి పాల్గొన్నారు.

# గిరిజనులకు విద్య ప్రాణాధారం

### ఓడిద్య సోమశంకర్



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ బాల్య దశ నుంచే గిరిజనులు విద్యతోనే ప్రామాణిక దశ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని రాష్ట్ర ఎస్టి కమిటీ సభ్యులు ఓడిద్య సోమ శంకర్ అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయితీ మినీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముట్టటించారు. ఇటీవల ఈ పాఠశాల నందు విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలిసినాయని అందుకోసమే పాఠశాలను పరిశీలనకు వచ్చినట్లు సోమశంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ వాళ్లు ఏర్పాటు చేస్తున్న విద్యా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని మరియు విద్యార్థులను పూర్తిస్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చక్కటి వసతులు ఉన్న ఈ పాఠశాల నందు విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అంతర్జాతీయ స్థాయిలో విద్య ద్వారా పై స్థాయికి చేరవచ్చు అని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ తదితర తక్కువ జాతి వారికి ప్రభుత్వం చక్కటి విద్యా అవకాశాలను ఏర్పాటు చేశారని వాటిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత మీపై ఉన్నదని ఆయన బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ రెడ్డి ప్రసాద్, ఆర్ఐ రాజశేఖర్, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచి, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రాచవేటివారిపల్లెలో స్వచ్ఛత హి సేవా

### - మొక్కలు నాటిన అధికారులు, టిడిపి నాయకులు



నిమ్మనపల్లె, మేజర్ న్యూస్ : నిమ్మనపల్లె మండలం, రాచివేటి వారిపల్లి పంచాయతీ లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆచార్ల పల్లి, గొల్లపల్లి రోడ్డుకు పెద్దఎత్తున మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల తహసిల్దార్ ధనుంజయులు, ఆర్.ఐ.రాంప్రసాద్, వీఆర్వోలు నాగరాజు, రామకృష్ణ, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తరపున సెక్షన్ ఆఫీసర్ ఫారెస్ట్ గార్డు శోభారాణి, హరినాథ్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్, పంచాయతీ సెక్రటరీ మారప్ప ఆధ్వర్యంలో పంచాయతీ సచివాలయ సిబ్బంది ఎన్ఆర్ ఈజీఎస్, తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంక టేష్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, బూత్ కన్వీనర్ ఉదయ్ కుమార్,శివ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణానికి,పచ్చదనానికి చెట్లు పెంపకం ముఖ్య మైన విషయమన్నారు. చెట్లు పెంచడం ద్వారా చల్లదనము సకాలంలో వర్షాలు కురవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున చెట్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తుందని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రతి ఆదివారము మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటున్నారని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడానికి ప్రాముఖ్యతనివ్వాలని కోరారు.

# రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన సదస్సు




రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ సిఐ విశ్వనాథ రెడ్డి రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అలా నడపడం వల్ల రోడ్డు ప్రమాదలు ఏదైనా జరిగితే మీ కుటుంబాలలో పరిస్థితి ఒకసారి ఆలోచించాలని విద్యార్థులకు సూచించారు. వాహనదారులు చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి యువకులైన మీరే దేశ భవిష్యత్తు మీరు కూడా మీ గ్రామాలలోని పెద్దలకు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించాలన్నారు. సిఐ విశ్వనాథ్ రెడ్డి పలు ట్రాఫిక్ అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## పోలీసుల పర్యవేక్షణలో పేదలకు అల్పాహారం



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట అన్న క్యాంటీన్‌లో శుక్రవారం ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఇడ్లీ, పొంగలి పంపిణీ చేశారు. ఇందులో పార్టీ నాయకుడు పీరు, మాజీ కౌన్సిలర్ ముమ్మడి చిన్నయ్య పాల్గొన్నారు. నిన్న రాత్రి ప్రారంభోత్సవంలో గొడవ చోటు చేసుకోవడంతో దాదాపు 500 మందికి తెచ్చిన భోజనం చాలా వరకు మిగిలిపోయిందని నిర్వాహకులు తెలిపారు.

## ఐదుగురు మిట్స్ విద్యార్థులకు హెచ్.డి.ఎఫ్.సి స్కాలర్ షిప్స్



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.సి.ఏ మొదటి సంవత్సరము చదువుతున్న 5 మంది విద్యార్థిలకు (హెచ్.డి.ఎఫ్.సి) బ్యాంక్ పరివర్తన్ ఈసీఎస్ఎస్ ప్రోగ్రామ్ (మెరిట్-కమ్-నీడ్ బేస్డ్) స్కాలర్షిప్పులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం హెచ్.డి.ఎఫ్.సి వారు విద్యార్థుల మెరిట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ స్కాలర్షిప్పులు అందజేసినట్లు ఆయన తెలిపారు. దొడ్ల దీప్తి, నాదెండ్ల గిరి, ఏర్వ వెంకట తరుణ్, బి.సహిత కంసల సంధ్యారాణిలు స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులలో ఉన్నారని,వీరికి ఒక్కక్కరికి రూ.35,000 చెప్పున స్కాలర్షిప్ అందజేసినట్లు ఆయన అన్నారు. స్కాలర్‌షిప్‌లు అందుకున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మెరిట్ యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి అభినందనలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య పనులను చేపట్టిన టిడిపి గడ్డం చెంగల్ రాజు

### సూర్యకు వార్తకు స్పందన





ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ప్రతిజ్ఞకే పరిమితమైన పారిశుద్ధ్యం మురికి గుంటలను తలపిస్తున్న బాత్రూంలు అన్న వార్తకు కదిలిన పాలన యంత్రాంగం స్థానిక టిడిపి నాయకులు గడ్డం చంగల్ రాజు చొరవ తో పారిశుద్ధ్య పనులు చేపట్టి బాత్రూంలో క్లీన్ చేయించడం జరిగింది అనంతరం స్వచ్ఛత హె సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం బొమ్మవరం గ్రామం జిల్లా ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో విజయరావు స్థానిక టిడిపి నాయకులు గడ్డం చంగల్ రాజు చెట్లను నాటి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఒక్కొక్కరు ఒక్కొక్క చెట్టు నాటి నీరు పోసి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పిఎస్ బాలసుబ్రమణ్యం హెచ్ఎం మస్తాన్వల్లి హవిల్లా ప్రవళిక మారుతి పాల్గొన్నారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు గడ్డం చంగల్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో ఎప్పుడు ఎటువంటి అవసరత వచ్చిన వెంటనే తమకు తెలియజేస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని అవసరమైతే సొంత నిధులను కూడా పాఠశాల అభివృద్ధికి వినియోగించి అభివృద్ధి పథంలో ముందంజలో ఉండే విధంగా పాఠశాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులంతా కూడా క్రమశిక్షణతో మీదికి బొమ్మవరం గ్రామానికి పాఠశాలకి మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులను కోరారు

## 100రోజుల ప్రగతిపై సమీక్షలు

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఈ నెల 21 నుండి 26 వరకు ఉమ్మడి ప్రభుత్వం పాలన వందరోజుల పాలనపై సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నామని వాటి ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకోవచ్చని ఆయా గ్రామాల ప్రజలు ఈ సమావేశాలకు పాల్గొని వారి సమస్యలను సూచనలను తెలియజేయవచ్చని రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 21 నుండి 26 వరకు నియోజకవర్గ ఐదు మండలాలలో ఈ కార్య క్రమాల్లో నిర్వహిస్తామని వీటి ద్వారా ఎంతో ప్రగతిపై అవగాహన కలిగి ఉండవచ్చని ఆయన తెలియజేశారు. 100 రోజుల పాలనలో ప్రజలకు ఇష్ట పూర్వకమైన అభిప్రాయాలను తెలియజేయవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి, సంబంధిత అధికారులు ఉమ్మడి పార్టీ నాయకులు పాల్గొంటారని ఎమ్మెల్యే తెలిపారు.

## నేటి నుండి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

### - మునిసిపల్ కమిషనర్ కె.ప్రమీల



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నేటి నుండి అనగా 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మదనపల్లి మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం తన చాంబరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 21వ తేదీ మాలిక్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు దేవళం వీధి పరిధిలో ప్రజలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని,23వ తేదీ పోతబోలు పంచాయతీలో,24వ తేదీ నిమ్మనపల్లి మండలం, రెడ్డివారిపల్లి పంచాయతీ, 25వ తేదీ రామసముద్రం మండలం,ఆర్.నడింపల్లి పంచాయతీ, 26వ తేదీ సిటిఎం -2 పంచాయతీలలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు నందుకున్న శీపాల ఉమామహేష్



పుల్లంపేట, మేజర్ న్యూస్ మండల పరిధిలోని రంగంపల్లి పంచాయతీలోని ఆర్ ఉప్పరపల్లె పాఠశాల ఉపాధ్యాయుడు ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నందుకు స్థానిక ఎస్‌బివిడి సభ జూని యర్ కళాశాలలో శుక్రవారం శీపాల ఉమా మహేష్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసరెడ్డి ఎస్‌బివిడి విద్యా సంస్థల కస్పాండ్ నూకల శ్రీరాములు, ప్రిన్సిపాల్ రాజు, టీచర్స్ యూనియన్ నాయకులు నరేంద్రనాథ్, జిపి హైమావతి, మునగపాటి శ్రీనివాసులు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రమణ మూర్తి, గుంటి శివయ్య సామా రాంబాబు, నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, సామ మునిరత్నం బిజెపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షల కోట్లు అప్పు చేసి ప్రజా జీవితాన్ని భ్రష్టు పట్టించారు

### టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు



రాజంపేట, మేజర్ న్యూస్: .రాజంపేట టీడీపీ కార్యాలయంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్ మోహన్ రాజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్యం కాదు, చేతల ప్రభుత్యం అన్నారు. చంద్ర బాబు నాయుడుకు చరిత్రలో మరచి పోలేని విజయం అందించారన్నారు.కూటమి ప్రభుత్యం వంద రోజుల్లో చారిత్రాత్మక విజయాలను సాధించారన్నారు. గత వైసిపి ప్రభుత్యం12 లక్షల కోట్లు అప్పు చేసి ప్రజా జీవితాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. చంద్రబాబు నాయుడు 100 రోజుల్లో 20 రోజులు విజయవాడ వరదలకు కేటాయించినా ఎక్కడా పాలన కుంటూ పడలేదన్నారు.త్వరలో చంద్ర బాబు నాయుడు పాలన దేశంలో నెంబర్ వన్ కాబోతోందనీ ధీమా వ్యక్తంచేశారు.

## స్వచ్ఛహి సేవ అంశంపై వ్యాసరచన పోటీలు



సుండుపల్లె మేజర్ న్యూస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి నందు టి సుండుపల్లి గ్రామీణ బ్యాంకు వారి సహకారంతో కేంద్ర ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న స్వచ్ఛహి సేవ కార్యక్రమంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది ఇందులో హై స్కూల్ విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొన్నారు వీరిలో మొదటి బహుమతి వెంకట శృతి ఇంటర్, రెండవ బహుమతి షేక్ రిజ్వా పదవ తరగతి, మూడవ బహుమతి శివ నందిని ఇంటర్ ఫస్టియర్ సాధించడం జరిగింది వీరికి గ్రామీణ బ్యాంకు మేనేజరు వేణు బాబు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయన్న ఎంఈఓ 2 రవీంద్రనాథ్ వేణు బాబు గారు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వము తలపెట్టిన స్వచ్ఛహి సేవ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండలం మంట పంపల్లె పంచాయతీ సచివాలయంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో, సచివాలయ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా వారు సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటినట్ల యితే ఆ మొక్కలు వృక్షాలై ప్రాణవాయువు లభింప చేస్తాయని ఆక్సిజన్ కు ఎటువంటి కొరత ఉండదని ప్రస్తుత కాల పరిస్థితుల దృష్ట్యా వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉండటం వల్ల వర్షాలు సక్రమంగా కురవ డం లేదని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటినందువలన గ్రామం పచ్చదనంగా ఉండి పర్యావరణం మెరుగ్గా ఉంటుందని తద్వారా చెట్లు ఉండడం వల్ల నింగి మేఘావృతమై సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో పల్లెలు పట్టణాలు సమృద్ధిగా సస్య శ్యామలంగా ఉంటాయని ప్రజలకు తెలియ జేశారు.

# అధికార పార్టీ మజాకానా. పంతం నెగ్గించుకున్న టిడిపి యువ నాయకుడు

### ప్రోటోకాల్ లేకపోయినా ప్రారంభించిన టిడిపి నాయకుడు.. ప్రారంభోత్సవానికి వైసిపి నాయకులు గైహాజరు ఎమ్మెల్యే. ఎమ్మెల్సీ లేని సమయంలో ప్రారంభోత్సవం




బద్వేలు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ప్రోటోకాల్ ప్రకారం శాసన సభ్యురాలు డాక్టర్ సుధా. ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి హాజర్ కావలసి ఉండగా ప్రారంభోత్స వానికి గై హాజరయ్యారు. . వివరాలోకి వెళితే వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉప ఎన్నికల భాగంగా వైసిపి నాయకుల అభ్యర్థన మేరకు మునిసిపాలిటీలో ఆదాయ వనరులు లేవని అప్పటి ముఖ్యమంత్రి విన్నవించడంతో బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా ఉన్నతాధికారుల ద్వారా పర్మిషన్ తెచ్చేందుకు వైసిపి నాయకులు ఎంతో శ్రమించి పెట్రోల్ బంక్ నిర్మాణం ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయించారు. అప్పటి అధికార పార్టీ నాయకు ల ఐకమత్యంతో బద్వేల్ మున్సిపాలిటీ ఆదాయం పునరులుగా వచ్చేందుకులక్షల రూపాయలు వేచించిపెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేశారు. పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చెయ్యాలి అనుకున్న సమయంలో ఎన్నికలు కోడ్ రావడంతో ప్రారంభోత్సవానికి అంతరాయం కలిగింది. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో వైసిపి పార్టీ నాయకులు ఓడిపోవడంతో అప్పటి ప్రతిపక్ష పార్టీ అయినా టిడిపి జనసేన బిజెపి కూటమి ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలవడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో వైసిపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటిచేసిన డాక్టర్ సుధా మరల శాసన సభ్యురాలుగా గెలుపొందారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ను గత నెల ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర మంత్రి ఫరూక్ ద్వారా వైసిపి నాయకులుప్రారంభించాలని నిర్ణయించారు కానీ అధికార పార్టీకి చెందిన నాయకుల పేర్లకు సంబంధించి ప్రోటో కాల్ విషయంలో మున్సిపల్ అధికారులు కనబరచకపోవడంలో అల సత్వం వహించారని అధికారా పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి ప్రారంభనికి రావలసిన ఉండగా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి ఫరూక్ రాలేక పోతున్నానని తెలపడంతో ప్రారంభోత్సవం వాయిదా పడింది . పంతం నిగ్గెందుకు.అధికారంలో కూటమి ప్రభుత్వం ఉండడం వల్ల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫోటో కాల్ విషయంలో మున్సిపల్ అధికారులు అధికారిక పార్టీ వారు చెప్పిన విధంగా ఏర్పాటు చేయడంతో పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి వైసిపిపార్టీ కి చెందిన శాసన సభ్యురాలు డాక్టర్ సుధా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు గోపాల స్వామి రాచపూడి వెంకట సాయి కృష్ణ మున్సిపాలిటీ కౌన్సిలర్ వైసీపీ పార్టీకి చెందిన నాయకులు గైహాజరయ్యారు. ఎలాంటి గొడవలు జరగకుండా పెట్రోల్ బంక్ ను ప్రోటో కాల్ సంబంధం లేని వ్యక్తి ప్రారంభించడం ఏమిటని స్థానిక ప్రజలు చర్చించుకోవడం విశేషం.

## నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా: టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి




జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: గడిచిన వంద రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనను గాడిలో పెట్టిందని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు వార్డు సచివాలయంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. గత ప్రభుత్వంలో అబివృద్ధి శూన్యం పరిపాలన అభివృద్ధి గత ప్రభుత్వంలో పాలకులు అబివృద్ధి పేరుతో రాష్ట్ర పరిపాలనను నాశనం చేశారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినటువంటి కొద్దికాలంలోనే రాష్ట్ర అభివృద్ధి వైపు చంద్రబాబు నాయుడు అడుగులు వేయిస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల ఇండస్ట్రియల అభివృద్ధి, సోలార్ ప్రొడక్షన్, సిమెంట్ ఇండస్ట్రీస్ అభివృద్ధి వైపు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ వార్డు సచివాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉంటుందని మునిసిపల్, వార్డు సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలన



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్నటువంటి శుభ సందర్భంగా శుక్రవారం సింహాద్రిపురం ఎంపీడీవో కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ముఖ్య అతిథులుగా పా ల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలన. ఇది మంచి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ 4.000 రూపాయలు, వికలాంగులకు, దివ్యంగులకి 6000 రూపాయిలు ఒకటో వ తేదీనే ఇళ్ల వద్దనేబిపింఛన్ లబ్ధిదారులకు పింఛన్ ఇచ్చిన ప్రభుత్వం. నిరుద్యోగ యువతకు 16.437 ఉపాధ్యాయబిబినియామకాలకు మెగా డీఎ స్సీకి చర్యలు తీసుకున్నారు. పేదవాడీ నోటి వెంట ఆకలి అనే మాట వినకూ డదు అని రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 175 కు పైగా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేసి పేదవాడికి అమ్మలా ఆదరించిన ప్రభుత్వం.బిడ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచారు..ఆగస్టు 23 న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13, 326 పంచాయతీలో బిఒకేరోజు గ్రా మ సభలు నిర్వహించడం జరిగింది. రూ 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానం చేశారు. బిప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిదాతల పేర్లు.బి బిప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తేదినే జీతాలు ఇస్తున్నటువంటి చంద్రబాబు ప్రభుత్వం అంతేకాకుండా పేదల సంక్షేమం కోసం పోరాడే ప్రభుత్వం ఒక్క తెలుగుదేశ ప్రభుత్వమేనని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల పాలన సందర్భంగా గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి



ప్రొద్దుటూరు రూరల్. మేజర్‌న్యూస్: వందరోజుల పాలన అభివృద్ధి గురించి గడప గడప తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పాలన సీఎం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఎమ్మెల్యే వరద పేర్కొన్నారు ప్రొద్దుటూరు మండలంలోని దొరసాని పల్లె గ్రామంలో ఎన్డీఏ కూటమి వంద రోజుల పాలన గురించి అడిగి తెలుసుకుంటూ ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు సమయానికి అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సమస్యలు ఉన్న కొంతమంది ప్రజలు ఆయనకు వారి సమస్యలను చెప్పుకున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకుడు సుధాకర్ రెడ్డి స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## అభివృద్ధి ప్రణాళికను రూపొందించడం

### జిల్లా లేబర్ అధికారి శ్రీకాంత్ నాయక్



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను అభివృద్ధి చేయడంలో ప్రణాళికను రూపొందిస్తున్నామని జిల్లా లేబర్ అధికారి డి. శ్రీకాంత్ నాయక్ తెలిపారు. శుక్రవారం కొర్రపాడు గ్రామ సచివాలయంలో 100 రోజుల పాలన పై ఇది మంచి ప్రభుత్వం కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆనంద్ నాయక్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవడం గ్రామాల్లోని వనరుల ఆధారంగా ప్రజలను అభివృద్ధి పరచడం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు అందుకోసం గ్రామ ప్రజలతో చర్చించి మెరుగైన ఉపాధి అవకాశాలను రూపొందించడం జరుగుతుందన్నారు ఎంపీడీవో షాకీర్ అలీఖాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు ఇంకా గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తామన్నారు గ్రామ సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనలో ప్రజలకు మంచి రోజులు వచ్చాయన్నారు ఇప్పటికే వృద్ధులు వికలాంగులు వితంతువుల పింఛన్లను పెంపుదల చేసి వారికి ఆసరాగా నిలవడం జరిగిందన్నారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుపరిచి ప్రజల ఆస్తులను భద్రత కల్పించడం జరుగుతుందన్నారు ఇంకా విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు మెగా డీఎస్సీ తో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సంక్షేమం అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: జనసేన జగదీష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడాస్థల ప్రహరీ చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్, మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుంధర దేవి ప్రారంభించారు. అనంతరం దేరంగుల జగదీష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,గౌరవ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు దేశీయ మొక్కలు అయినటువంటి వేప ,నేరేడు ,జామ ,ఉసిరి, చింత మొక్కలను నాటామని పేర్కొన్నారన్నారు .ఈ కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు మంజుల ,సైన్స్ ఉపాధ్యాయురాలు శశికళ , రిటైర్డ్ డి.టి. వై ప్రసాద్ ,జనసేన నాయకులు ధీరజ్ ,పవన్ కళ్యాణ్, సురేంద్ర , విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వం కాదు..ముంచే ప్రభుత్వం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: చంద్రబాబు ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాదు.. ప్రజలను ముంచే ప్రభుత్వమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులైందని, తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ఎన్డీఏ కూటమి నాయకులు సొంత డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదమన్నారు. ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు ప్రధాన కారణమన్నారు. అయితే ఒక సామాజిక పెన్షన్ తప్ప మిగిలిన ఐదు హామీలు అమలు కావడం లేదన్నారు. రైతు, యువత, విద్యార్థి, మహిళ, బిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలను నమ్మించి మోసగించిన ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వం అంటారా? అని తులసిరెడ్డి ప్రశ్నించారు. అలాగే ఉచిత ఇసుక విధానాన్ని ఆయన తప్పు పట్టారు. పులివెందుల మెడికల్ కాలేజీకి, ఎన్ఎంసి 50 సీట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్దని చెప్పడం అసమర్థతకు పరాకాష్ట అన్నారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని విమర్శించిన టిడిపి, గడిచిన వంద రోజుల్లో రూ. 25 వేలు కోట్లు అప్పు చేయడం విడ్డూరమన్నారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్న సూక్తిని బాబు ప్రభుత్వం పాటించడం మంచిదన్నారు. లేకుంటే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే బాబు ప్రభుత్వానికి కూడా పడుతుందని తులసిరెడ్డి హెచ్చరించారు.

# వందరోజుల చంద్రబాబు ప్రభుత్వం అట్టర్ ప్లాప్

## మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి




కడప సిటి, మేజర్‌న్యూస్: మోసం, దగా, ప్రజా వంచనతో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి తెలుగు దేశం ప్రభుత్వం వందరోజుల పరిపాలన అట్టర్ ఫ్లాప్ అయ్యిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమలా పురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్ర నాథ్ రెడ్డి అన్నారు శుక్రవారం నగరంలోని ఆ పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ వందరోజుల్లో చంద్రబాబు ఏదో ఘనకార్యం చేసినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటన్నారు వృద్ధులకు పింఛన్లు తప్ప ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు సూపర్ 6 హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. వంద రోజులకు వందరూపాయల మద్యం ఇవ్వడం జరుగుతోందని ఎద్దేవా చేశారు, సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ప్రజల సొమ్మును దోచుకోవడం అప్పులు చేయడం సిగ్గు చేటన్నారు 18 ఏళ్ళు నిండిన మహిళలకు 15 వేలు, ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం లాంటి పథకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు ఉచిత ఇసుక ఇస్తానని చెప్పి డబ్బులు గుంజుతున్నాడని విమర్శించారు అసమర్థ, అపద్దాల చంద్రబాబు తన వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు అమరావతి, విజయ వాడ వరద ముంపు విషయాన్ని డైవర్ట్ చేయడానికి తిరుమల లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారని నిప్పులు చెరిగారు తన సొంత హెరిటేజ్ కంపెనీ నెయ్యిని అమ్ముకొనేందుకు డ్రామా లాడుతూ తన రాజకీయ లబ్ధి కోసం శ్రీ వెంకటేశ్వర స్వామిని సైతం వాడుకుంటున్నారని ఆరోపించారు చంద్రబాబు లాంటి నీచ నికృష్టపు ముఖ్యమంత్రి బహుశా దేశంలో ఎక్కడా ఉండరని దుయ్యబట్టారు గోబెల్స్ ప్రచారం చేసి ప్రజలను మోసం చేయాలని చూస్తే మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు వైఫల్యాల టిడిపి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే అర్హత నైతిక హక్కు ఏమాత్రం లేదన్నారు ఎందుకంటే ఈ వీ ఎం ల ద్వారా వచ్చిన ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు వందరోజుల్లోనే 40 మర్డర్లు అనేక మాన భంగాలు చేసి ప్రజల్లో అభాసు పాలైన టిడిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు ఇప్పుడు ఎన్నికలు పెట్టినా తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 175 సీట్లను గెలు స్తుందని జోస్యం చెప్పారు ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, కార్పొరేటర్ పాకా సురేష్, శ్రీరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గండి కొవ్వూరులో ఇసుక రిచ్ పెట్టద్దు

## ఎమ్మెల్సీకి గ్రామస్తుల వినతులు

చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట మండలం గండికోవూరు సమీపంలో ఇసుక రీచ్‌ను పెట్టాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఉపసంహరించుకోవాల ని గ్రామస్తులు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి వేడుకున్నారు. పొలాల్లో ఉన్న బోర్లలో ఇప్పటికే నీరు ఇంకిపోయిందని వర్షాలు లేకపోవడంతో తీవ్ర నీటి ఎద్దడి నెలకొందని ఇప్పుడు ఇసుక రీచ్ పెట్టడం వల్ల మా బోర్లలో నీరు పూర్తిగా రాకుండా పోతాయని పంట పొ లాలు దెబ్బతింటాయని ఎమ్మెల్సీకి తెలిపారు. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి మరొక చోటికి ఇసుక రీచ్ ఏర్పాటు చేసేలా చూస్తామని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిణి శ్రీదేవి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ప్రతి రైతూ బాధ్యతగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కే. శ్రీదేవి అన్నారు.మండలంలోని చెన్నూరు,బుడ్డాయపల్లి, శివాలపల్లి గ్రామాలల్లో శుక్రవారం ఆమె పర్యటించి పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే అన్ని సంక్షేమ పథకాలకు అర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పంట నమోదు చేసుకున్న రైతులు ప్రభుత్వం ప్రకటించే నిర్దిష్ట ధరకు ధాన్యం అమ్ముకోవచ్చని అలాగే పంటల బీమా వర్తిస్తుందని చెప్పారు. పంట సాగు చేస్తున్న ప్రతి రైతు కూడా పంటల నమోదుకు అర్హులేనని తెలిపారు.ఈ నెల 23న పంట నమోదుకు చివరి గడువు అని కాబట్టి ప్రతి రైతూ ఏయే సర్వే నెంబర్‌లో ఏయే పంటలు సాగు చేస్తున్నారో ఆ పంటలను గ్రామ రైతు సేవా కేంద్రంలో పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ కుమార్ రెడ్డి, ఇందిర, రైతులు పాల్గొన్నారు.

# చక్రాయపేట టీడీపీ ఇంచార్జ్ రేసులో లోమడ భాస్కర్ రెడ్డి!



చక్రాయపేట మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జిగా సిద్ధారెడ్డి పల్లె గ్రామానికి చెందిన లోమడ భాస్కర్ రెడ్డి పేరు దాదాపుగా ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో సీనియర్ నాయకుడిగా అందరి మన్ననలు పొందిన భాస్కర్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇన్చార్జిగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మండలంలో చాలా గ్రామాల్లో పట్టున్న నాయకుడిగా మంచి పేరు సంపాదించుకోవడంమే కాక పార్టీలో అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా గుర్తింపు ఉండటంతో భాస్కర్ రెడ్డి పేరు తెర మీదకు తెచ్చినట్లు తెలుస్తుంది. టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి భాస్కర్ రెడ్డికి సమీప బంధువు కావడం గమనార్హం. వారంలోగా ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించబోతున్నట్లు తెలుగుదేశం కార్యకర్తలు చర్చించుకుంటున్నారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## ఉపాధ్యాయసంఘ నాయకుడు పి.రమణారెడ్డి, పంచాయితీ సెక్రటరీ కె.లక్ష్మీసృజన



కలసపాడు మేజర్‌న్యూస్ : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె.లక్ష్మి సృజన పేర్కొన్నారు. శుక్రవారం ఇ.రామాపురం నందు గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సచివాలయం మరియు పాఠశాల పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి,లక్ష్మీసృజనలు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత మెరుగుపడాలంటే విరివిగా మొక్కలు నాటి,పెంచాలని అన్నారు.కరువులు,వరదలు,తీవ్ర ఎండలు లాంటి ప్రకృతి విపత్తుల నుండి బయటపడాలంటే మొక్కలు నాటి పెంచినపుడే సాధ్యపడుతుందన్నారు.అదే విధంగా రైతులు,ప్రజలు వీలున్న చోటల్లా మొక్కలు నాటి పెంచాలన్నారు.చెట్లను నరకడం మానుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం పిల్లలు,పెద్దలు ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు.మొక్కలు ఎక్కువగా ఉన్నపుడు స్వచ్ఛమైన గాలి లభించి, అనేక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్.వి.సత్యనారాయణ,సచివాలయ సిబ్బంది రహంతుల్లా, మల్లికార్జున, ప్రశాంతి, స్వర్ణలత, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## కంటి పరీక్షల నిపుణులు సుధాకర్ రెడ్డి

## పౌష్టికాహారంతో దృష్టి లోపాన్ని నివారించవచ్చు

## ప్రిన్సిపల్ సత్యవతమ్మ





లింగాల,మేజర్‌న్యూస్ : లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షల నిపుణులు సుధాకర్ రెడ్డిచే విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిత్యం పౌష్టికాహారం తీసుకుంటూ ఫాస్ట్ ఫుడ్ జంక్ ఫుడ్ మానేస్తే దృష్టి లోపం సమస్యలు రావని, తద్వారా చదువులో రాణించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయడం, పాఠశాలకు,గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చిన వారవుతారన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న విద్యార్థినిలకు ప్రభుత్వం కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మి నరసమ్మ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఏఎన్ఎం స్వర్ణ,హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి,ఆశ కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ చెట్లను సంరక్షించాలని మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక శేషప్ప తోట నందు స్వచ్ఛతా హి సేవ - 2024 పథకం క్రింద మొక్కలు నాటే కార్యక్రమం స్థానిక సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది.ఇందులో భాగంగా సచివాలయ సిబ్బందితో కలసి మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు, శేషప్పతోట రెసిడెన్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యుల కలసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లా డుతూ ప్రకృతి వైపరీత్యాలు అధిగమించాలన్నా, కాలుష్యానికి దూరంగా ఉండాలంటే అది చెట్లవల్లనే సాధ్యమవుతుందన్నారు.కావున ప్రతి ఒక్క కుటుంబం ఒక మొక్క నాటడంతోపాటు చెట్టును సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, అశ్విని, నిర్మల, సతీష్, ప్రేమ్‌కుమార్, శ్రావణి, సుగుణ, రుక్మిణి,అలేఖ్య అసోసియేషన్ సభ్యులు సరస్వతమ్మ,అంజనీ దేవి పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీకి పాల్పడిన వారిని శిక్షించాలి

### - నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



మదనపల్లె,మేజర్ న్యూస్ : పరమపవిత్ర మైన తిరుమల లడ్డూ కల్తీ వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మదన పల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ డిమాండ్ చేశారు.దీనిపై శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీకి జంతువుల కొవ్వు వాడిన మాట నిజమేనని విజిలెన్స్ ప్రాథమికంగా ఇచ్చిన నివేదికలో తేలిందని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ తయారీ కోసం గత 50 ఏళ్లుగా కర్ణాటకకు చెందిన కేఎంఎఫ్‌కి చెందిన నందిని నెయ్యిని వాడు తుండగా గత ప్రభుత్వం కేఎం ఎఫ్ బదులు తమిళనాడు కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారన్నారు. ఎందుకంటే రేటు తక్కువన్నారని,తాము ఇచ్చే నెయ్యి తక్కువకే ఇస్తున్నామని,అంతకన్నా తక్కువ రేటుకు ఎవరైనా ఇస్తే తప్పనిసరిగా నాణ్యతా లోపం ఉన్నట్టేనని కేఎంఎఫ్ సంస్థ అధ్యక్షుడు బహిరంగ ప్రకటన కూడా చేశారని గుర్తు చేశారు.అందుకు తగ్గట్టుగా గత ప్రభుత్వం తెచ్చిన తమిళనాడు కంపెనీ నెయ్యికి బదులు జంతువుల కొవ్వును సరఫరా చేసిందనే ఆరోపణలు ఉన్నాయంటే గత ప్రభుత్వం కావాలనే తిరుమల లడ్డూని అపవిత్రం చేసే కుట్ర చేశారని తెలుస్తుందని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థి వైద్యానికి ఆర్థిక చేయూత



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఇంజనీరింగ్ కళాశాల, ఆదిత్య హెల్పింగ్ హాండ్స్ ఆదిత్య అల్యూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాన్సరుతో బాధపడుతున్న పూర్వ విద్యార్థి టీ వేదానంద్ (రిజిస్టర్ నెంబర్ 208పి5ఎ0412)కి 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.ప్రస్తుతం వేదానంద సెయింట్స్ జాన్స్ మెడికల్ హాస్పిటల్ బెంగళూర్ నందు బ్లడ్ క్యాన్సరుకి ప్రథమ చికిత్స పొందు తున్నాడు.ఈ చికిత్సకు సుమారు నాలుగు లక్షల వరకు ఖర్చవుతుందని మరియు వ్యాధి తీవ్రతను బట్టి ఖర్చు పెరిగే అవకాశం ఉందని అని డాక్టర్లు తెలిపారు.అందులో భాగంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, చైర్మన్ ఆర్ రామ్మోహన్ రెడ్డి ప్రెసిడెంట్ ఎం.నాగ మల్లారెడ్డి 50వేల రూపాయలు చెక్కుని వేదానంద తండ్రికి అందజేశారు.

# నూతన ఆర్.ఓకు శుభాకాంక్షలు తెలిపిన సచివాలయ అడ్మిన్లు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి మునిసిఫల్ నూతన రెవెన్యూ ఆఫీసరుగా శుక్రవారం డోగుపర్తి విజయకుమార్ బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని సచివాలయాల అడ్మిన్లు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ సచివాలయ అడ్మిన్లు బాధ్యతాయుతంగా పనిచేసే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సచివాలయ వ్యవస్థలో పన్నులు వసూళ్లు, ప్రజా సమస్యల పరిష్కారంలో అడ్మిన్లది క్రియాశీలక పాత్ర అని గుర్తు చేశారు.వృత్తిపరంగా వారికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.అనంతరం సచివాలయ అడ్మిన్లు మాట్లాడుతూ నూతన ఆర్వోగా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన సూచనలు, సలహాలు మేరకు నడుచుకుని విధులు నిర్వహిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీధర్ బాబు, అనిత,అభిషేక్, హితకర్ మనోహర్, హరిప్రసాద్ రెడ్డి, రవి శ్రీకాంత్, సుమియా, వైష్ణవి, శ్రీని వాసులు, శివ కుమార్, మునస్వామి, భార్గవ్, రాఘవ ఇతర అడ్మిన్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధికి యోగా ధ్యానం పాఠాలు





రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీలో ఈనెల 19,20వ తేదిలలో యోగా బ్రీతింగ్ పై ఆటా ప్లివింగ్ వారిచే శిక్షణా తరగ తులు నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ఆటా ప్లివింగ్ సంస్థ, బెంగుళూరు నుండి డాక్టర్ శరత్, టీమ్ లీడర్, అభిషేక్, శరత్ చంద్ర, డాక్టర్ అనసూయ, రవిచంద్ర, స్వేష్, అరుణ, బాలాజీ అనే పది మంది ఆటాప్లివింగ్ సభ్యులు స్వచ్ఛందంగా విచ్చేసి శిక్షణా తరగతులు నిర్వహించారు. గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ పేర్కొన్నట్లు, విద్యార్థుల కోసం సమగ్ర వ్యక్తిత్వాన్ని సృష్టించడం అనేది అత్యంత అవసరం. ఈ సమగ్రతలో శారీరక ఆరోగ్యం, భావోద్వేగ సౌలభ్యం, మేధస్సు ప్రతిభ, మరియు సత్ప్రవర్తన కలగ లిపి ఉండాలి. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం వల్ల వారు జీవనంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనే శక్తి సంపాదిస్తారు. ప్రాచీన భారతీయ యోగా ధ్యానం పద్ధతుల ద్వారా విద్యార్థులకు జీవన నైపుణ్యాలు బోధించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పాఠాలు విద్యార్థులను మరింత శాంతంగా, దృష్టి పూర్వకంగా, నిగ్ర హంతో ఉండేలా చేయడంలో సహాయపడతాయి. యోగా ధ్యానం వ్యక్తిగత వృత్తి జీవితాలలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా స్వీకరించే శక్తివంతమైన వారిగా అభివృద్ధి చెందుతారని వారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఎం. సుబ్బారావు, హెచ్అండ్ఎస్ హెచ్ఓడి డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



చిన్నమండెం మేజర్ న్యూస్ మండలంలోని జిల్లా వాండ్లపల్లె కు చెందిన సుంకర నారాయణ 55 రోడ్డు ప్రమాదంతో శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు సుంకర నారాయణ ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో రోడ్డుపైనే పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు మృతి చెందిన రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు వారు తెలిపారు మృతి చెందిన నారాయణకు ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు వారు తెలియజేశారు ఆయన ముత్యంతో భార్య కూతుళ్లు బాధాకరానికి గురైనట్లు వారు తెలిపారు

# దశాబ్ద కాలంగా పచ్చ జెండా అండగా సిబిఎన్ సేవ టెస్ట్ చైర్మన్ అభినేత్ర





ఓబులవారివల్లి మేజర్ న్యూస్: రాజంపేట పార్లమెంట్ పరిధిలో పసుపులేటి బ్రహ్మయ్య నాయకత్వంలో నాటిన మొక్క అభినేత్ర నేటికీ పసుపులేటి బ్రహ్మయ్య ఆదర్శంగా చంద్రబాబు వీరాభిమానిగా బాల్య దశలోనే విద్యార్థి నాయకుడిగా ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శిగా రాజం పేట పార్లమెంట్ నుండి ఎంపికై తెలుగుదేశం పార్టీకి అభినేత్రి కుటుంబం దశాబ్ద కాలంగా అవినేత్ర కుటుంబం నుండి తల్లి ఎంపీటీసీగా పార్ల మెంటు నాయకుడికగా జిల్లా ఉపాధ్యక్షులుగా అవి నేత్ర రాజంపేట పార్లమెంట్ స్థానంలో తెలుగు తమ్ముళ్ల నోట చంద్రబాబు వీరాభిమానిక తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలలో చిన్న వయసులోనే తలలో నాలుకలా వ్యవహరిస్తూ పార్టీ కార్యకలాపాలలో కీలక పాత్ర పోషిస్తూ అసోసియేషన్ యువతను ఆకర్షిస్తూ పార్టీ బలోపేతాని కృషిచేసిన అభినేత్ర తన 16 ఏట ప్రారం భించిన రాజకీయ ప్రస్థానం నేటి కింద శబ్ద కాలం పూర్తి చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ చేత గుర్తింపు పొంది తెలుగుదేశం పార్టీకి రాజంపేటలో తలలో నాలుకల వ్యవహరించే అభినేత్ర ఇప్పటికే సిబిఎన్ సేవా ట్రస్ట్ ప్రారంభించి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పచ్చ జెండాకి కేరాఫ్ గా రాజంపేట పార్లమెంటు స్థానంలో తనదైన ప్రత్యేకత చాటుకుంటున్న అవినీతికి ఆశించిన రీతిలో ఎమ్మెల్యే స్థానం దక్కకపోయినా చంద్రబాబు భరోసా ఇవ్వడంతో సంక్షేమ కార్యక్రమాలలో చురుగ్గా ఉంటూ సిబిఎన్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరొకవైపు పార్టీ కార్యకలాపా లలో చురుగ్గా పాల్గొంటున్న అభినేత్రికి ఏ పదవి వివరించెనుందో తెలుగుదేశం అధినాయకత్వం ఎటువంటి నిర్ణయం వెల్లడించబోతుందో అభినేత్ర యువ సైన్యం సిపిఎం సేవా ట్రస్ట్ వాలంటీర్స్ అంత ఆసక్తిగా అభినేత్రి పై అధిష్టానం నిర్ణయం కోసం ఎదురుచూస్తూ వేచి చూస్తూ ఉండడం సర్వత్ర అభినేత్ర అభిమానుల్లో 2010 నుండి 2024 వరకు పార్టీలో కొనసాగుతున్న అభినేత్ర రాజకీయ భవిష్యత్తుపై చంద్రబాబు మార్కు నిర్ణయం రాజంపేట తెలుగు తమ్ముళ్ల మదిలో నోటా అభినేత్ర మాట నానుడిగా ఉండటం విశేషం

# నాలుగు దుంగలు స్వాధీనం ... వ్యక్తి అరెస్ట్



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం రాయవరం సెక్షన్ ముడుంపాడు బీటు పరిధిలో వాన బండ ప్రదేశంలో తనిఖీ చేయగా నాలుగు ఎర్రచందనం దుంగల ను, శివ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సానిపాయి రేంజ్ అధికారి వైసీ రెడ్డి తెలియజేస్తూ వాన బండ ప్రదేశంలో మా ఫారెస్ట్ అధికారులు తనిఖీ చేస్తున్న గా ఫోర్డ్ ఫిగో ఏపీ 02 ఏజె 8126 ఆపకుండా అతివేగంగా వెళ్లడంతో మా సిబ్బంది కారును వెంబడించి పట్టుకొని నాలుగు ఎర్రచందనల ను, తమిళనాడు తిరుపుత్తూరు చెందిన శివకుమార్ అని మత్తయిని అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడంలో పాల్గొన్న రాయవరం డివైఆర్ఓ రమేష్‌బాబు, ముడుంపాడు బీచ్ ఎఫ్‌బిఓలు అంజనా స్వాతి, లక్ష్మీప్రసన్న, లీలా హరి, స్ట్రైక్ ఫోర్స్ సిబ్బంది ని అభినందించారు.

# ముక్కవారి పల్లెలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముక్కా వరలక్ష్మి

ఈరోజు ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లి పంచాయతీలోని స్వేచ్ఛ హీ సేవా కార్యక్రమం లో భాగంగా, గ్రామంలో పలు అభివృద్ధి పనులను గురించి, ప్రజలు సమస్యలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మొక్కలు నాటి, గ్రామ సమస్యలు గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పలు శాఖ అధికారులు, సర్పంచులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసానిచ్చిన కూటమి ప్రభుత్వ వందరోజుల పాలన

## పరిపాలనను గాడినపెట్టిన ఘనత చంద్రబాబుదే

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 100 రోజుల పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు భరోసానిచ్చిందని,రాష్ట్రంలో గతి తప్పిన పాలనను సీఎం చంద్రబాబు నాయుడు గాడిన పెట్టాడని మదనపల్లి శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వందరోజుల పాలన ఎంతో సజావుగా సాగిందని,ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. ఈ వంద రోజుల్లో ఎక్కడ అరాచకాలు,దౌర్జన్యాలు లేవని ఇది ప్రజల ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది మంచి ప్రభుత్వం అనే పేరిట ప్రజా వేదిక కార్యక్రమాలను నియోజకవర్గంలో నిర్వహించాలని పిలుపు నిచ్చారన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో 21వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రజావేదిక కార్యక్రమాలతోపాటు సమావేశాలు నిర్వహిస్తామన్నారు. శనివారం మదనపల్లి పట్టణం దేవళం వీధి పరిధిలోని మాలిక్ ఫంక్షన్ హాల్ నందు ప్రజా దర్బార్ కార్యక్రమం ఉంటుందని, 23వ తేదీ సోమవారం పోతబోలుసచివాలయం,24వ తేదీ నిమ్మనపల్లి మండలం, రెడ్డివారిపల్లి సచివాలయం, 25వ తేదీ రామసముద్రం మండలం ఆర్.నడింపల్లి సచివాలయం, 26వ తేదీ మదనపల్లి గ్రామీణ మండలం సిటిఎం- 2 సచివాలయం పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో తనతోపాటు నియోజకవర్గంస్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజా వేదికలో అర్జీల రూపంలో అందజేయవచ్చునని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, టిడిపి నాయకులు నాదెళ్ల శివన్న,నవీన్ చౌదరి,సంగం హరి,నాగూర్ వలి,షంషీర్,పఠాన్ ఖాదర్ ఖాన్,సూదీళ్ల సుధాకర్, విద్యాసాగర్, బావా జాన్, జేసీబీ మధుసూదన్ రెడ్డి,శివకృష్ణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సదస్సులో అభిషేక్ రెడ్డి



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య విశ్వవిద్యా లయ ప్రో ఛాన్సలర్ అభిషేక్ రెడ్డి 2024 సెప్టెంబర్ 18,19 తేదీలలో ఫ్రాన్స్ పర్యటన చేశారు. ఈ పర్యటనలో ఆయన టులౌస్ నగరంలో నిర్వ హించిన యూరోపియన్ అసోసియేషన్ ఫర్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ 2024 సదస్సులో పాల్గొన్నారు. యూరోపియన్ ఉన్నత విద్యా రంగంలో అంతర్జాతీయకరణకు సంబంధించి నిపుణుల అవగాహన, నెట్‌వర్కింగ్, వనరుల ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. ఈ సదస్సు ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల మధ్య గ్లోబల్ లర్నింగ్ అనుభవాలను పెంచుకోవడమే లక్ష్యం. ఈ సందర్భంగా, ఫ్రాన్స్ లోని భారత రాయబారి కార్యాలయం నుండి మాదవ్ ఆర్. సుల్ఫులే, మొదటి కార్యదర్శి, మరియు సదాఫ్ చౌధరీ, భారత కాన్సులేట్ జనరల్ ప్రతినిధులు, ఆయనకు ప్రత్యేక సన్మానం చేశారు. భారత విద్యారంగానికి ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ ఆయనకు "ఫ్లాగ్ బేరర్ ఆఫ్ ఇండియన్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే సర్టిఫికేట్ అందజేశారు. అభిషేక్ రెడ్డి పర్యటన విద్యారంగంలో కీలకమైన అడుగు అని అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పేర్కొన్నారు.

# కల్తీ నెయ్యితో స్వామి వారి ప్రసాదం చేసి భక్తుల మనోభావాలు దెబ్బతిసిన వైసీపీ

### టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



చెన్నూరు మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేశంలో ఎంత ప్రసిద్ధో,స్వామి వారి లడ్డు కూడా అంతే ప్రసిద్ధని అట్టి లడ్డులను సైతం కల్తీ నాణ్యత తక్కువ ఉన్న నెయ్యితో వైసీపీ ప్రభుత్వంలో లడ్డులు చేయించారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛమైన ఆవు నెయ్యితో లడ్డులు చేయాలని భక్తుల మనోభావాలు కాపాడాలని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు ఆదేశిస్తే వైసీపీ నాయకుడు మాజీ టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి, చంద్రబాబు నాయుడును టీటీడీలో ప్రమాణం చేయాలని డిమాండ్ చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఆయన మాట్లాడిన మాటలు అపద్దాలని అంటూ భక్తుల మనో భావాలతో ఆడుకున్నది వైసీపీ అని నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి) ద్వారా ఆవు నెయ్యిలో కల్తీ నూనెలు ఉన్నాయని ల్యాబ్ ద్వారా నిరూపణ అయిందనిఆరోపణలతో మరొక్కసారి వైసీపీ అపద్దాల పార్టిగా రుజువయిం దని. టీడీపీ నిజం మాట్లాడే పార్టిగా ప్రజల్లో నిలిచిందన్నారు. స్వచ్ఛ మైన నెయ్యి 95.68 ఉండాల్సింది 19.72 ఉంది. అంటే మిగతాది పలు రకాల నూనెతో కల్తీ చేసి లడ్డును తయారు చేయించి వైసీపీ ప్రభుత్వం టీటీడీని అపవిత్రం చేశారని వివిధ ల్యాబ్‌ల ద్వారా నిరూపణ అయ్యాయని ఇక మీదట స్వచ్ఛమైన అవునెయ్యితో భక్తులకు స్వచ్ఛమైన లడ్డులు దొరుకు తాయన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రూపన గుడి,షేక్ అబ్దుల్ పాల్గొన్నారు.

# అదుపులో గంజాయి ముఠా : ఎస్.ఐ



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని తేర్నంపల్లి గ్రా మంలో గంజాయి మోటాలపై దాడులు నిర్వహించి పట్టుకున్న ఎస్ ఐ మధు సూదన్ రావు, వివరాల్లోకి వెళితే తేర్నాంపల్లి గ్రామానికి చెందిన పట్టన్ గుత్తి సేక్షవల్లి, అతని సోదరి యెల్లటూరు సబీరా, ఎల్లటూరు రాజా కుల్లాయప్ప వీరి వద్ద నుండీ గంజాయి పట్టుకున్నామని ఆయన అన్నారు. వారి వద్ద గంజాయి 2.700 గ్రాముల నిషేధిత గంజాయి ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించామని ఎస్సై మధుసూదన్ రావు, తెలిపారు. ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండలం లో ఇ లాంటి ముఠాలు ఎక్కడ ఉన్న మాకు సమాచారం ఇవ్వాలని ఎవరు సమా చారం ఇచ్చిన వారి పేర్లు మేము గోప్యంగా ఉంచుతామని అలాగే మా పోలీస్ సిబ్బందికి కొంతవరకు మీరు సమాచారం తెలపాలని అన్నారు. ఇలాంటి ముఠాల వల్ల మీ పిల్లలు కూడా ఇలాంటి మత్తు పదార్థాలకు బానిసలు అవు తారని అందుకు ఇలాంటి వాళ్లను మీకు తెలిసిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.ఇలాంటి ముఠాలను ఎక్కడ ఉన్న ఉపేక్షించమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రం లడ్డు ప్రసాదం అపవిత్రం చేయాలనుకోవడం అమానుషం



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ గత ప్రభుత్వంలో పాలకులు శ్రీ కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమల మహా పుణ్యక్షేత్రం శ్రీవారి లడ్డు ప్రసాదం వెలకట్ట లేని భాగ్యం అటువంటి లడ్డు ప్రసాదం తయారీలో నెయ్యికి బదులుగా కొవ్వు పదా ర్థాలతో వచ్చే నూనెను వ్యర్థ పదార్థాలతో తయారు చేసే ఆయిల్ వాడి హిందువుల మనోభావాలను దెబ్బ తీయడం కాకుండా వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను అపవిత్రం చేసినారని టీవీల్లో పేపర్లో చూసి చాలా బాధపడ్డాం మనోవేదనకు గురి అయ్యాం ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాం లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులుధర్మకర్త కడియాల వెంకట సూర్యప్రసాద్ కోశాధికారి యనమల విశ్వనాథ్ బిజెపికృష్ణయ్య రామకృష్ణ గంగిశెట్టి రవీంద్రారెడ్డి వెంకట కృష్ణయ్య టీచర్ రామకృష్ణయ్య ఆర్ఎస్ఎస్. అనంతరెడ్డి పసుపులేటి వెంకటరమణయ్య గురు స్వామి ఎలమంద వెంకటరమణ టైపిస్ట్ టి కృష్ణయ్య రవీంద్ర పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# దోమల నివారణకు చర్యలు



ముద్దనూరు,మేజర్‌న్యూస్: డెంగ్యూ, మలేరి యా, చికెన్ గునియా తదితర జ్వరాలకు కారణమైన దోమ లను నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన గ్రామ ప్రజలకు విశదీకరించినట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, మండల ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలి పారు. ముద్దనూరు మండలంలోని ఆర్ జి పల్లి గ్రామంలో ఫ్రైడే - డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, వృద్ధి కాకుండా ఉండాలంటే దోమల గుడ్లు, లార్వాను నిర్మూ లించాలన్నారు. దానికి తగు సలహాలు, సూచనలను అందిం చినట్లు తెలిపారు. అనంతరం దోమలు వృద్ధి అయ్యే డ్రైనే జీలలో అబేట్ ద్రావణం పిచికారి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ ఓబులేసు, సిహెచ్ఓ వాని, ఆశా కార్యకర్త వరలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హైస్కూల్ నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పులివెందుల లోని గవర్నమెంటు హై స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత గురించి పిల్లలకు వివరించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం స్కూల్ పిల్లలతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇదే కార్యక్రమం లో భాగంగా బాకరాపురం అర్బన్ హెల్త్ సెంటర్ నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎం పనితీరుపై డ్వాక్రా మహిళలు అసంతృప్తి



తొండూరు, మేజర్‌న్యూస్ : మండలం లోని డ్వాక్రా సంఘాల మహిళలు వెలుగు అధికారి ఏపీఎం పనితీరుపై తీవ్రంగా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మండలం వ్యాప్తంగా కొన్ని డ్వాక్రా సంఘాల నుంచి వైతొలుగుతున్నట్లు సమాచారం్న పలు గ్రామాల యానిమేటర్ల చేతివాటం ఎక్కువ అవుతున్నాయని,కొన్ని సంఘాల వారికే ప్రాముఖ్యత ఇస్తున్నాడంతో డ్వాక్రా మహిళలకు జీర్ణించుకోలేక పోతున్నారు. డ్వాక్రా సంఘాలకు ఈవో లోన్ బకాయిలను రెండు,మూడు కంతులు ఎక్కువే చెల్లింపు చేస్తున్నట్లు డ్వాక్రా మహిళలు లబోదిబోమంటున్నారు. ఎదురించి మాట్లాడితే వారికి లోన్స్ సమయానికి చేయరని మహిళలు పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ ఎపియం దృష్టికి తీసుకపోయిన ప్రయోజనం శూన్యంగా ఉందని మహిళలు తెలుపుతున్నారు. యనిమేటర్లు చేతులు తడిచేయడంతో వారు చూసి చూడనన్నట్లు వ్యవహరిస్తున్నారని పలు డ్వాక్రా సంఘాల మహిళలు తెలిపారు. ఇలా వ్యవహరిస్తున్నాడంతో ఎపిఎం పనితీరుపై డ్వాక్రా సంఘాల మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలు డ్వాక్రా సంఘాల మహిళలు కోరుతున్నారు.

# పులివెందులలో అత్యంత చురుకుగా పనిచేస్తున్నటువంటి ఆ నాయకుడు ఎక్కడ ఎక్కడ ?

## ప్రతి సమస్యపై తనదైన శైలిలో స్పందిస్తూ అధికారులను హడలెత్తించిన వైయస్ హయాం నుంచి కాంగ్రెస్లోనే లీనమైన వేలూరు ఎక్కడ



పులివెందుల మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో వైయస్ హాయం నుంచి కొనసాగుతూ పార్టీ గడ్డుకాలంలో ఉనికిని కాపాడిన ఆ నాయకుడు ఎక్కడ అని పలువురు ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడుచుపోయినప్పుడు పులివెందుల నియోజకవర్గంలో పార్టీకి గడ్డుకాలంలో తానున్నానంటూ ఆ నాయకుడు నిలిచారు. సింహం సింగిల్‌గా వస్తుం దన్నట్లు ఒక్కడే అధికార, ప్రతిపక్ష నాయకులకు చుక్కలు చూపించేవాడు. ప్రతిరోజు ప్రతి సమ స్యపై తనదైన శైలిలో స్పందిస్తూ అధికారులను హడలెత్తించేవారు. స్వయంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి గ్రామాల్లో పట్టణంలో సంచరిస్తూ ఎప్పటికప్పుడు ఆ సమస్యలను ఇటు అధికారపక్ష నేతల దృష్టికి, అటు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారమయ్యేలా చూసేవాడు. ఒక మాటలో చెప్పాలంటే ఆయన స్టేట్మెంట్ ఇస్తే అధికార పక్షం, అధిక రులు బెంబేలెత్తి ఏదన్న ఉంటే మాకు చెప్పండి మీరు స్టేట్మెంట్ ఇవ్వద్దండి అని వేడుకునేవారు. ఆయన పనితీరుకు మెచ్చిన కాంగ్రెస్ పార్టీ అధి ష్టానం రాష్ట్ర అధికార ప్రతినిధితో పాటు పులి వెందుల నియోజకవర్గం బాధ్యతను కూడా ఇచ్చింది. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పులివెందులలో అత్యంత చురుకుగా పనిచేస్తున్నటువంటి ఆ నాయకుడు ఎవరంటే వేలూరు శ్రీనివాసరెడ్డి.. అయితే కాంగ్రెస్ పార్టీలోకి వైయస్ కుమార్తె షర్మిల వచ్చినప్పటి నుంచి ఆయన ప్రభావం ఎందుకో తగ్గిపోయినట్లు కనిపిస్తోంది. పలువురు అధికార, అనధికారుల ఫిర్యాదులు చేయడం వల్ల, పార్టీలో కొందరు ఆయనకు వ్యతిరేకంగా చెప్పడం వలన నో.. పార్టీ ఆయనను దూరం చేసుకుందన్న సమాచారం. ఆయన పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా చురుకుగా పాల్గొనకుండా మౌనంగా ఉంటు న్నారు. గతంలో పులివెందుల నియోజకవర్గం ఇన్చార్జిగా ఉంటూ ఎన్నికలను ఎదుర్కొన్న ఆయన ఈ ఏడాది ఎన్నికల్లో మాత్రం ఆయనకు సీటు కేటాయించకపోవడంతో పాటు పార్టీ పరంగా దూరం పెట్టినట్లు తెలుస్తోంది. వైఎస్ షర్మిల రాకతో పార్టీ బలోపేతం అవుతుందన్న దృష్ట్యా ఆయనను ఎదగనీయకుండా పలువురు అడ్డుకున్నట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ఈ విషయమై సదరు నాయకుడు వేలూరు శ్రీనివాస్‌రెడ్డిని అడిగితే నవ్వుతూ అదేం లేదన్న.. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల నా పనులు నేను చేసుకుంటున్నాను అన్నారు .కాంగ్రెస్ పార్టీని వీడి వేరే పార్టీలోకి వెళ్లే అవకాశాలు ఏమైనా ఉన్నాయంటే అలాంటిది కూడా ఏమీ లేదన్న అని చెప్పారు .తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఒక కార్యకర్తగా పనిచేస్తానని పదవులు ఇవాళ ఉంటాయి ..రేపు పోతాయన్న ఎందుకన్నా అని సమాధానం ఇచ్చారు.. పార్టీలో మీకు ఎవరైనా శత్రువులు ఉన్నారా? వారు మిమ్మల్ని రాజకీయంగా అనగదొక్కాలని చూస్తున్నారా? అన్న ప్రశ్నకు బదిలీస్తూ నేను అజాత శత్రువునన్న పార్టీలో నాకు అందరు మిత్రులే నాకు ఎవరూ శత్రువులు లేరని వెల్లడించారు. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ పులివెందులలో బతికి బట్టకట్టడానికి వేలూరు శ్రీనివాసరెడ్డి కృషి ఎంతైనా ఉందన్న విషయం అందరికీ తెలుసని పలువురు పేర్కొంటున్నారు. ఇకపోతే శ్రీనివాసల రెడ్డి సేవలను అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. ఇటీవల అధిష్టానం వేలూరు శ్రీనివాస్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించి మునుపటిలా చురుకుగా పనిచేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో శ్రీనివాస్ రెడ్డికి పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించేందుకు కూడా అధిష్టానం యోచిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అటు అధికార, ప్రతిపక్ష, ప్రభుత్వ యంత్రాంగం పై నిరంతరం పోరాడే శ్రీనివాసు రెడ్డి లాంటి నాయకుడికి కూడా కాలానుగుణంగా ఆటుపోట్లు తప్పలేదని పలువురు పేర్కొంటున్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోండి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల డిపో నందు డయల్ యువర్ డిఎం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు పులివెందుల డిపో మేనేజర్ రామకృష్ణ గారు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికాముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఈ నెంబర్ 9959225780 కు చేయాలన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వాట్సాప్ ద్వారా ఈ 9959225780 నెంబర్‌కు తమ సమస్యలను మెసేజ్ రూపంలో తెలపవలెనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలలో దృష్టి లోపం ఉన్న విధ్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. శుక్రవారం ఆ పాఠశాలలో నేషనల్ హెల్త్ ప్రోగ్రాం కంట్రోల్ ఆఫ్ బ్లైండ్నెస్ అండర్ స్కూల్ హెల్త్ కార్యక్రమం నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ రెడ్డన్న ఆధ్వర్యంలో దాదాపు 320 విద్యార్థులను కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్య ఉన్న 28 మందికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ సుగుణమ్మ, పిహెచ్సి సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్ వెంకటలక్ష్మమ్మ, ఏఎన్ఎం నాగస్వర్ణ, స్టాఫ్ నర్సు అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సంఘాలు ఐక్యత కలిగి ఉండాలి

## నేషనల్ బిషప్ కౌన్సిల్లో చైర్మన్ కాత్రగడ్డ పిలుపు

కడప కల్చరల్ మేజర్ న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న క్రైస్తవ సంఘాలు ఐక్యత కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నేషనల్ బిషప్ కౌన్సిల్ లో బిషప్ కాత్రగడ్డ పిలుపు నిచ్చారు గత గురువారం విజయవాడ సింగ్ నగర్ కాలనీ షాదిహాన ఫంక్షన్ హాల్ లో నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ మూడు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్ర,ఢిల్లీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలోప్రముఖప్రతినిధులు,నాయకులు, బిషప్పులు, హాజరయ్యారు భారతదేశంలో క్రైస్తవ ము వెనక బడి ఉందని, అందుకే క్రైస్తవులం దరూ ఏకం కావాలని, ఈ సందర్భం గా నాయకులు మాట్లాడారు, ఈ సమావేశానికి కడప జిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రెవ డా మల్లెం విజయ భాస్కర్, బిషప్ కే శామ్యూల్ బాబు, బిషప్ బోనం ప్రభుదాసు, బిషప్ డేనియల్ కృష్ణదాసు, పాస్టర్ విక్టర్ పాల్. హాజరయ్యారు. అనంతరం సింగినగర్ లో బిషప్ కాత్రా గడ్డ మార్టిన్ చేతుల మీదుగా కొంతమంది వరద బాధితులకు బట్టలు పంపిణీ చేశారు అనంతరం బిషప్ బోనం ప్రభుదాసు, పల్నాడు పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జయ ప్రకాష్ సింగినగర్ లోకల్ పాస్టర్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో వరద బాధితులకు, కొంతమందికి బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా స్థానిక వరద బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇండిపెం డెంట్ బిషప్ కౌన్సిల్ కమిటీ స్థానిక సంఘ కాపరులు, తదితరులు పాల్గొన్నారు



# బిజెపి శివసేన నాయకులు క్షమాపణ చెప్పాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి శివసేన నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బిజెపి శివసేన నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. వారి వ్యాఖ్యలను ప్రజలందరూ ఖండించాలని కోరారు. ఇకమీదట ఇలాగే రాహుల్ గాంధీ పై అసంబద్ధ ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం మడితాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్‌పై డిఆర్పి అల్లావల్లి అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. విద్యార్థులకు తెలియజేస్తూ లైంగిక సంపర్కం ద్వారా, కలిసిత సూధుల ద్వారా, రక్తమార్పిడి ద్వారా, తల్లి ద్వారా బిడ్డకు ఎయిడ్స్ వ్యాపిస్తుందని తెలియజేశారు. అనుమానం ఉన్న వ్యక్తులు ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్ష చేయించుకోవచ్చని పరీక్ష వివరాలు గోప్యంగా ఉంచుతామని నిర్ధారణ అయితే మందులు తీసుకుని జీవన కాలం పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే ఎంపీహెచ్వో వీరనారాయణ మాట్లాడుతూ రెండు వారాల దగ్గు,సాయంకాలం జ్వరం, ఛాతిలో నొప్పి, దగ్గినప్పుడు గళ్ళలో రక్తం పడడం, బరువు తగ్గడం,ఆకలి మందగిం చడం అటువంటి వంటి లక్షణాలు ఉంటే టీవీగా అనుమానించవచ్చని అలాంటి లక్షణాలు గల్ల పరీక్ష చేయించుకుంటే జబ్బు నిర్ధారణ అయితే ఉచితంగా ఆరునెలలు పాటు హాస్పిటల్లో మందుల ఇస్తారని, అలాగే లేప్రోజీ గురించి తెలియజేస్తూ స్పర్శ జ్ఞానం లేక మచ్చలు ఉంటే లేప్రోజీ గా అనుమానించవచ్చని దానికి తొమ్మిది నెలల నుంచి 12 వరకు ఉచితంగా మందులు ఇస్తారని లేప్రోజీ కి ఇచ్చిన మందులు సక్రమంగా వాడకపోతే అంగవైకల్యం వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీ ప్రసన్న,ఏఎన్ఎం శశికళ, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, లింకు వర్కర్ ప్రసాద్, ఆశా వర్కర్లు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# తిరుమల లడ్డు కల్తీ బాధగా ఉంది

## ప్రవాస తెలుగు గల్ఫ్ అసోసియేషన్ నాయకులు తులసి కుమార్



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంకలియుగ వైకుంఠవాసున్ని చూడడానికి ప్రపంచ నలు మూలలనుండి వస్తుంటారు. తిరుమలలో వెలసిన వెంకటేశ్వర స్వామికి ప్రపంచం అంతా భక్తులున్నారు. రెండు రోజులనుండి మీడియాలో , సోషల్ మీడియాలో తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి విషయం ప్రపంచ భక్త జనాన్ని నివ్వెర చేసిందని తిరుపతి కి చెందిన ప్రవాసీయుడు డాక్టర్ ముక్కు తులసి కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. రెండు రోజులనుండి విదేశాలలో ఉన్న భారత దేశానికీ చెందిన అనేక మంది భక్తులు ఈ కల్తీ లడ్డు విషయా న్నుయి అడుగుతున్నారని ఏమి చెప్పాలో అర్థం కాలేదని ఆవేదన వ్యక్త పరిచారు .దేవుడు దయవల్ల . ప్రతినెలా తిరుమల నుండి వచ్చే వెంకటేశ్వర స్వామి లడ్డు దుబాయ్ ప్రాంతంలో అనేక మంది భక్తులకి ఉచితంగా పంపిణి చేస్తుంటానని అందరు సంతోషంగా స్వీకరించేవారని. ఇప్పుడు పదే పదే కల్తీ విషయం అడగడం వలన ఏమి చెప్పాలో అర్థం కాలేదని అన్నారు. భక్తుల మనోబావాన్ని, నమ్మకాన్ని వమ్ము చేసిన వారిని వేంకటేశ్వరుడు కఠినంగా శిక్షిస్తాడని, తప్పు చేసినవారిని ఉపేక్షించొద్దని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా వందరోజుల సంబరాలు



పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్ద తిప్ప సముద్రం మండలం పట్టేము వాండ్లపల్లి పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో తంబళ్లపల్లె తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆదిమూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి కేకు కోసి నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆదిమూర్తి మాట్లాడుతూ దాసరిపల్లి జైచింద్రారెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని ఆయనకు ఇన్చార్జి ప్రకటించడం ద్వారా వడ్డిపల్లి వాసులందరూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. తదుపరి కార్యక్రమాలకు కూడా జై చంద్ర రెడ్డి వెంట ఉంటూ ముందుండి నడిపిస్తామని తెలుగుదేశం పార్టీ జెండాను తంబళ్లపల్లో రానున్న రోజుల్లో ఎగరేస్తామని ఆయన పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, చంద్ర,ఆనంద్,అశోక్, అనీల్, గణేష్,జయ,వెంకటేష్, భరత్,నరసింహులు,మహేష్ పాల్గొన్నారు.

# ఇళ్లపట్టాలు, రైతుల సమస్యలు పరిష్కరించాలి : అఖిల భారత రైతు నాయకులు




ములకలచెరువు, మేజర్ న్యూస్ తంబాలపల్లి నియోజకవర్గం ములకలచెరువులోని ఇళ్ల పట్టాలు, వ్యవసాయభూమి పట్టాలు, పాస్ పుస్తకం ఆర్ ఎస్ సి, బోరు ఈసీలు భూమి హక్కు దారులకు కల్పించాలని, పేదల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ శాఖ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు అని పేర్కొన్నారు తక్షణమే రైతుల సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చేయాలని ఎమ్మార్వో ప్రదీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో అఖిల భారత రైతు జిల్లా అధ్యక్షుడు చిన్న వెంకటరమణ, మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు నారాయణ, కార్యకర్తలు లిఖిత్ కుమార్, వెంకటేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# తిరుమల లడ్డు పేరుతో వైసిపిపై విష ప్రచారం

## మీడియా సమావేశంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : తిరుమల లడ్డు పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేయడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని వైసిపి అన్నమయ్య జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటి నుండి 100 రోజులుగా చేసింది ఏమీ లేకపోవడంతో ప్రజలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అడుగుతారన్న భయంతోనే తిరుమల లడ్డు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విష ప్రచారానికి తెరలేపారని విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, చేప నూనె కలిపారంటూ విష ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని విమర్శించారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఇలాంటి సమస్యలు ఎక్కడ కనిపించలేదని నిజంగా లడ్డు ప్రసాదంలో అపవిత్రం కలిగి ఉంటే ఆరోజు చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదో చెప్పాల న్నారు. తిరుమల లడ్డుపై ల్యాబ్ రిపోర్ట్‌లు అన్నీ ఈ ఏడాది జూలై మాసంలో నమూనాలు తీసుకొని పరీక్షించిన అనంతరం రిపోర్టులు ఇచ్చిన సమయంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో ఒకసారి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. లడ్డు ప్రసాదానికి అవసరమైన నెయ్యిని సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఉంటారని, అందులో హెరిటేజ్ వాళ్లు కూడా ఉన్నారనే విషయాన్ని చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి లడ్డు ప్రసాదానికి ఏమైనా నెయ్యి ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్, వైసీపీ నేతలు సుగవాసి శ్యాంకుమార్, కలీం పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత : ఎంపిడిఓ



తంబల్లపల్లి మేజర్ న్యూస్ పర్యావరణాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని ఎంపిడిఓ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత అందరిపై ఉందన్నారు, స్వచ్ఛ హి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంలో కూటమి నాయకులు తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏపీఓ అంజనప్ప,ఏవో ఆనంద్ కుమార్, ఈ ఓ ఆర్డీ దీలీప్ కుమార్, మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, పురుషోత్తం, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సాంబశివ రెడ్డి, రామలింగ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు మొక్కలు మూలాధారం



లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ మండలంలోని మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్లు తుమ్మల చంద్రమ్మ అహల్య, సెక్రటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయము ఎదుట స్థానిక జడ్పీ హైస్కూల్ నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సెక్రెటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మొక్కలు మానవాళికి మూలా ధారమైనవని అన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరా ప్రాంతాలలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం వల్ల మంచి గాలితో పాటు వాతావరణం అనుకూలంగా ఉండి ప్రజలకు, జంతు జాలము, పక్షులకు ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వారి సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, క్లాత్ మిత్రలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



వేంపల్లె మేజర్ న్యూస్: విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రానించాలని పులివెందుల టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ పోటీలను ఆయన ప్రారంభించారు. అలాగే క్రీడా విధ్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల శ్రద్ధ వహిస్తోందని, ప్రతి క్రీడాకారుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. క్రీడలతో క్రమశిక్షణ, మంచి ఆరోగ్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర హెచ్ఎం శివమునెమ్మ, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, జయరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, శేషారెడ్డి, జబిబుల్లా, రామాంజీరెడ్డి, వేమాకుమార్, దక్కారమేష్, మహమ్మద్, మడక శ్రీను, బిజెపి నేతలు దొంతు సుమన్, గాలిహరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కలసపాడులో ముగిసిన అథ్లెటిక్ పోటీలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ అథ్లెటిక్ క్రీడల్లో భాగంగా పెండ్లిమరి కేజీబీవీ విద్యార్థులు తమదైన శైలిలో తమ సత్తా చూపించారు. అండర్17 షాట్ పుట్ బాలికల విభాగంలో పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన ఓ. ఐశ్వర్య, మౌనిక, సెయింట్ ఆంటోనిస్ స్కూల్ కి చెందిన భావన, తృతీయ స్థానాన్ని చేసుకుంది. అలాగే అండర్ 14 విభాగంలో దివ్యశ్రీ, శిరీష ,లు మరియు పూర్ణిమ, మూడో, స్థానాన్ని కైవసం చేసుకుంది. అండర్ 17 బాలురు విభాగంలో షాట్ పుట్ డిస్కస్ త్రో లో బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన, వినోద్కు ప్రథమ, చందు ద్వితీయ, ఉమేష్ చంద్రకు తృతీయ స్థానాలు వచ్చాయి. అలాగే అండర్ 14 బాలుర విభాగంలో సెయింట్ ఆంటోనీ స్కూలుకు చెందిన జయరాం ,బాల శివుడు,బాదుల్లా , కైవసం చేసుకున్నారు. 200 మీటర్స్ లో హారిక, దీవెన లు ద్వితీయ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు వారి ఆధార్, స్టడీ సర్టిఫికెట్లతో సహా, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు మరియు పిఈటి ల సంతకాలతో ఫార్మేట్‌ను ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ సుమన్ కు అందజేయాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి క్రీడాకారులకు అందరికీ మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించిన స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, చిత్తా, రాజశేఖర్ రెడ్డి కి మరియు చిత్తా, ప్రభావతి కి మండల పిఈటిల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సి. హెచ్, వెంకటేశ్వర్ రెడ్డి, జోగారావు, వెంకటసుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, సురేష్ రవి కుమార్, వాణి, వినీత్, కొమల మేరి, పాల్గొన్నారు.

# తుపాకుల కుళ్లాయమ్మ నేత్రదానం





పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ : పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లి గ్రామానికి చెందిన తుపాకుల కుళ్లాయమ్మ (85 సంవత్సరాలు) మరణించడంతో ఆమె కుమారులు వెంగముని, మునిశేఖర్, కుమార్తెలు మల్లీశ్వరి, నిర్మల,కోడళ్ళు శారద,ప్రసన్న లక్ష్మిలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అం ధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్య క్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషి యన్ హరీష్‌తో కలిసి మృతురాలి గ్రామానికి వెల్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించినప్పుడు నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే కార్నియా లను సేకరించి అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేక నేత్రదానం కోసం ఎదురుచూస్తూ ఉన్నవారికి నేత్రదానం ద్వారా చూపు ఇవ్వడంతో పాటు మరణించిన ఈ లోకాన్ని చూసే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో ప్రతి శుక్రవారం జరుగుతున్న, "డ్రై డే "కార్యక్రమాన్ని పరిశీలించుటకు, మరియూ ఈ ఏరియాలో ఉన్నటువంటి మలేరియా, డెంగ్యూ, కేసులను, వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, పరామర్శించే దాని కొరకు, జిల్లా మలేరియా అధికారి పి.మనోరమ ఆకస్మిక తనిఖీ చేశారు,ఇందులో భాగంగా, దోమకాటు వలన వచ్చు వ్యాధుల గురించి ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గునియా,మెదడువాపు జ్వరము,మొదలగు, కీటక జనిత వ్యాధులపై, తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియూ, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాలు, మరియూ వాటి ప్రదేశాలు, వాటి యొక్క నివారణ చర్యలు, గురించి ప్రజలకు, గ్రూప్ మీటింగ్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లాబరేటరీ లను సందర్శించి,రక్త నమూనాలను పరిశీలించి,రికార్డులను రిపోర్టులను, పరిశీలించారు తదుపరి ప్రజలను ఉద్దేశించి జిల్లా మలేరియా అధికారి, పి. మనోరమ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పాటిస్తూ, ప్రతి శుక్రవారం, డ్రై డే పాటిస్తే,ప్రతి ఇంటిలో కుడా దోమలను పుట్టకుండా నివారించగలమని, ప్రతి వక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమ తెరలు వాడాలని,తెలియచేసారు, ఈ కార్యక్రమంలో టి. నరసింహా రెడ్డి, సబ్ -యూనిట్ ఆఫీసర్, పోరుమామిళ్ల, శివశంఖర్ రెడ్డి, హెచ్‌ఈఓ, డిఎంఓ, ఆఫీస్ కడప,ఆరోగ్య విద్యాధికారులు సాదు వెంకటేశ్వర్లు, సరస్వతి, సి హెచ్‌ఓ, నిర్మల, యూడిసి బాలజీ, ల్యాబ్ టెక్నీషియన్, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం,కళావతి, ఫార్మసిస్ట్ రాంప్రసాద్ ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వే బ్రిడ్జి క్రింద ఏర్పడిన భారీ గుంతను పూడ్చండి

## రైల్వే అధికారులకు వినతి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ముద్దనూరు, చిలమకూరు రోడ్ నంబర్ 47 మధ్య గల రోడ్ సున్నపురాళ్లపల్లె నుండి ఆర్టీపీపీ ,పోట్లదుర్తి వెళ్లే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఏర్పడిన భారీ గుంతను వెంటనే పూడ్చివేయాలని ఎపి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి వర్షము పడిన వాన నీరు బ్రిడ్జి కింద భారీగా నిలుస్తుందని,అప్పుడు గుంత ఉందని తెలియక వాహన దారులు ప్రమాదానికి గురి అవుతున్నారు .నిత్యం వందలాది మంది కార్మికులు ఆర్టీపీపీ కి విధి నిర్వహణ కోసం వచ్చి వెళ్తుంటారని అలాగే పులివెందుల , ముద్దనూరు తది తర ప్రాంతాల ప్రజలు వివిధ పనులకోసం ప్రొద్దుటూరు వెళ్ళడానికి ఈ దారిని వినియోగించు కొంటునందున వందలాది వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే దారిలో భారీ గుంత పడడంతో చాల అసౌకర్యంగా ఉందన్నారు .ఏదైనా ప్రమాదం జరగకముందే రైల్వే అధికారులు స్పందించి మరమ్మతులు చెప్పాలని కోరుతున్నామన్నారు .

# లింగాల మండల స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని శుక్రవారం లింగాల మండల పరిషత్ కార్యాలయమును లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ మురళీమోహన్ రెడ్డి కార్యాలయమును సందర్శించడం జరిగింది. ఈ క్రమంలో ఆయన లింగాల మండల పరిషత్ డెవలప్ మెంట్ ఆఫీసర్ వి.లోకేశ్వరరావు మరియు ఏపిఓ గంగరాజు, కార్యాలయ సిబ్బందితో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం లింగాల మండల హెడ్ క్వార్టర్స్ గ్రామ సచివాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో చేతుల మీదుగా మొక్కలు నాటి కార్యక్రమమును స్పెషల్ ఆఫీసర్ ప్రారంభించారు. వారితో పాటు లింగాల మండల హౌసింగ్ ఏఈ రామసూరారెడ్డి,మరియు మరియు రాఘవేంద్రారెడ్డి అగ్రికల్చర్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి, డేటా ఎంట్రీ ఆపరేటర్ వై. కిరణ్, పంచాయతీ సెక్రటరీ జ్యోతి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోస్టుమాస్టర్ జనరల్‌ను కలిసిన పోస్టల్ యూనియన్ జాతీయ సెక్రెటరీ, రాష్ట్ర సెక్రెటరీ



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: పోస్టుమాస్టర్ జనరల్ కర్నూల్ నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి పోస్టల్ ఉన్నత అధికారులను. ఎఫ్ఎన్‌పిఓ యూనియన్ జాతీయ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ, రాష్ట్ర సెక్రెటరీ టి పి ఎస్ డేవిడ్ రాజ్ కలిసి బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ సెక్రెటరీ, రాష్ట్ర సెక్రెటరీ కర్నూల్ రీజియన్ లో ఉన్న తపాల సమస్యలు పై పీఎంజి కి తెలియజేశారు. సమస్యలపై వెంటనే పరిష్కారాన్ని కృషి చేస్తామని కర్నూల్ పిఎంజి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్ ఎ జి టి ఎస్ సర్కిల్ సెక్రెటరీ యోగేశ్వరరావు, కర్నూల్ డివిజనల్ యూనియన్ నాయకులు, ప్రొద్దుటూరు డివిజన్ యూనియన్ సెక్రెటరీ సత్య, ప్రొద్దుటూరు డివిజన్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. జాతీయ జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి శివాజీ తపాల ఉద్యోగుల సమస్యలపై ఎల్లవేళలా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సాధిస్తామని తెలిపారు. అనంతరం ఎఫ్ యన్ పి ఓ రాష్ట్ర సెక్రెటరీ పిఎస్ డేవిడ్ రాజ్ రాష్ట్ర స్థాయిలో తపాలా ఉద్యోగుల సమస్యలను, ఉద్యోగులు ఎదుర్కొంటున్నటువంటి టార్గెట్ల సమస్యలను, వారికి రాలవలసినటువంటి బెనిఫిట్ సదుపాయాలనులను వెంటనే వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఇది మంచి ప్రభుత్వం టిడిపి నాయకులు

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలం లోని స్థానిక లింగాల గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు లింగాల మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అలాగే పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం లింగాల గ్రామంలో టిడిపి ప్రభుత్వం నూరు రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వం అని లింగాల గ్రామంలో తొలి రోజు ఈ కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. ఈ నూరు రోజుల పాలనలో పింఛన్లు పెంపు, అన్నా క్యాంటీన్లు, టైటిల్ ఆక్ట్ వద్దు, కోస్తా రైతులకు ధాన్యం బకాయిలు, 1650 కోట్లు వీడియోలు చేశారు. ఇలాంటివి ఎన్నో పథకాలు ముందు ముందు ఇంకా మరెన్నో చేస్తారని ఆయన అన్నారు. ప్రతి ఇంటికివెళ్లి ఇది మంచి ప్రభుత్వం అనే పాంప్లెట్ ప్రతి ఒక్కరికి ఇచ్చి మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించివివరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లోకేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, టిడిపి నాయకులు,మాధవరెడ్డి,తిరుపాల్రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మహేష్ రెడ్డి, అభిషేకు,బ్రహ్మయ్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వంద రోజుల పాలనలో అందరూ సుభిక్షం

### రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

వేంపల్లె మేజర్‌న్యూస్: వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులైన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈనెల 20 నుంచి 26 వరకు గ్రామ, వార్డు స్థాయిలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలతో సమీక్షించనున్నట్లు తెలిపారు. ఫించన్ పెంపు, అన్న క్యాంటిన్లు, మెగా డిఎస్సీ విడుదల, ఉచిత ఇసుక విధానం తదితర వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేస్తామన్నారు.

**పర్యావరణ పరిరక్షణకు కృషి..**

మొక్కల పెంపకం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినట్లు అవుతుందని ఎమ్మెల్సీ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని



సంరక్షించాల్సిన ఆవస్యకత ఉందన్నారు. ఎంపిడిఓ దివిజ సంపతి, విద్యుత్ డిఇఇలు శ్రీకాంత్, గురుమోహన్ రెడ్డి, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి, దేవస్థానం మాజీ చ్కెర్మన్ జీవి రమణ, నాయకులు మైసూరారెడ్డి, దేశం సుబ్బారెడ్డి, గోటూరు నాగభూషణం, కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శివ, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ చెట్లను పెంచాలి



వల్లూరు, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ చెట్లను పెంచండి చెట్లు పెంచి పర్యావరణాన్ని చేయుటకు అందరూ ప్రోత్సాహంతో ముందుకు రావాలని ఆదినిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ నోడల్ ఆఫీసర్ వేణు గోపాలరావు పంచాయతీ కార్యదర్శి రియాజ్, వెలుగు సిసి రెడ్డయ్య, పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండలంలోని మిట్టపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం మొక్కలు నాటినారు. వారు మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన వాతావరణ కాలుష్యం తగ్గి అందరము ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరూ తమ విధిగా బాధ్యతగా భాగస్వాములై చెట్లు పెంచాలన్నారు చెట్లు తగ్గిపోవడం వలన వాతావరణంలో కాలుష్యం అధికమై వర్షాలు రాక వాతావరణంలో వేడి పెరిగి పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ వేణుగోపాలరావు పంచాయతీ సెక్రెటరీ రియాజ్, ఉపాధ్యాయు లు, లక్ష్మీనారాయణ, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి చెన్నకేశవులు,వీఆర్‌ఏ మీరావలి, రమీజా,హుస్సేన్ అమ్మ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్సీని కోరిన దేవస్థానం మాజీ ఛైర్మన్ జీవి రమణ

వేంపల్లె, మేజర్‌న్యూస్: చూట్టు నాలుగు మండలాలకు కేంద్ర భింధువైన వేంపల్లెలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయాలని దేవస్థానం మాజీ చ్కెర్మన్ జీవి రమణ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని కోరారు. శుక్రవారం ఎమ్మెల్సీ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో జీవి రమణ ఎమ్మెల్సీతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకుని అన్న క్యాంటిన్లు పున ప్రారంభించిందని, జిల్లాలోనే మేజర్ పంచాయతీగా కిర్తించబడ్డ వేంపల్లెలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఎమ్మెల్సీ స్పందించి తప్పక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వేంపల్లెలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి.. సగిలి. డేవిడ్ వర్ధంతి వేడుకలు

కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని హృదయ పేట గ్రామంలో జన్మించిన తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి సగిలి డేవిడ్, మొదటి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా మండలంలోని రాజకీయ ప్రముఖులు, బంధువులు ,ఆత్మీయ గురువులు, సమాధి దగ్గరికి వెళ్లి పుష్పగుచ్ఛాలని వేసి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం హెూలీ రోజరీ ప్రిన్సిపల్ గుడిసెనపల్లి, సుధాకర్ దివంగత నేత డేవిడ్ ఆత్మ శాంతి కోసం ఏడు మంది గురువులచే సమిష్టి దివ్య బలి పూజను సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ డీన్ గురువులైన జి. విజయరావు మాట్లాడుతూ, సగిలి డేవిడ్ ఆత్మీయనుసారంగా ఎంతో ప్రభు సేవలో గొప్ప దీవెనలు పొంది సమాధానరాగ్ని చర్చిని కట్టుటలో తన వంతు కృషి చేశారని కొనియాడారు. అలాగే డయాసిస్, విచారణ చర్చి స్థల విషయాలలో కీలక పాత్ర పోషిస్తూ కుల మత వర్గ వర్ణ విచక్షణ భేదం లేకుండా అన్ని వర్గాల వారిని కలుపుకొని పోతూ చర్చికి తగిన ప్రాధాన్యత ఇస్తూ, రాజకీయ పరంపరలో కూడా అనేకమంది పెద్దలతో కూర్చుని తనదైన శైలిలో పార్టీలకతీతంగా తాను ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడి చివరికి భగవంతుని దగ్గరికి చేరాడు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరము ఆయన ఆత్మకు నిత్య విశ్రాంతి కలిగేలా భగవంతుని ప్రార్థించాలని కోరారు. అనంతరం ప్రార్థన కూటమికి హాజరైన ప్రతి ఒక్కరికి చక్కటి ఆత్మీయ



విందును డేవిడ్ కుటుంబ సభ్యులు అందించారు. భోజనం అనంతరం అక్కల్ రెడ్డిపల్లి కతోలికా కోలాట బృందంచే రాష్ట్ర అవార్డు గ్రహీత ఎస్ పుల్లయ్య నేతత్వంలో చక్కటి క్రైస్తవ భక్తి గీతాలతో కోలాటం వేసి అందరినీ ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు విచారణ గురువులు, రేవిడెండ్ ఫాదర్, కొత్తపల్లి మనోహర్, చెన్నారెడ్డి పల్లె, విచారణ గురువులు బాలస్వామి, వరికుంట్ల విచారణ గురువులు ఫాదర్, జయరాజు, బద్వేల్ విచారణ గురువు లక్కినేని ఆరోగ్య రాజు కలసపాడు మండల టిడిపి నాయకులు దళిత నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం చంద్రబాబుదే

### వైకాపా నాయకులు మండిపాటు



పులివెందుల మేజర్‌న్యూస్ : దేవుడిని కూడా రాజకీయాలకు వాడుకునే దుర్మార్గమైన మనస్తత్వం గల ఏకైక వ్యక్తి చంద్రబాబునే అని పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మరియు పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డివైకాపా నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పత్రికాముఖంగా తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలన పూర్తైన సందర్భంగా ఎక్కడ ప్రజలు నిలదీస్తారని భయంతో కలియుగ దైవం తిరుమల తిరుపతి లడ్డూ తయారీ చేసే నెయ్యిలో కొవ్వు అనే ఓ కట్టు కథను తెరపైకి తెచ్చారని, ఇంత దుర్మార్గమైన పని ఎవరైనా చేయగలరా.? ఒక సీఎం ఇలా అబద్దాలు ఆడడం ధర్మమేనా.? భక్తుల మనోభావాలతో ఆడుకోవడం ధర్మమేనా.? ప్రతి 6 నెలలకు ఓసారి నెయ్యి సరఫరా కోసం టెండర్లు పిలుస్తారు. నెయ్యి నాణ్యత నిర్ధారణ పరీక్షను ఎవరూ మార్చలేదు. దశాబ్దాలుగా జరుగుతున్న పద్ధతుల్లోనే తిరుమలలో లడ్డూ తయారీ జరుగుతోందని పులివెందుల వైకాపా నాయకులు భగవంతునిపై నమ్మకంతో పేర్కొన్నారు. వంద రోజుల పాలనలో ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా ప్రజల ముందు తిరగలేదని, ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు పై ప్రజలు నిలదీస్తారని దేవుని పై డైవర్షన్ రాజకీయాలు మానుకొని ఇకనైన పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు తెలపాలని చెప్పారు, ఈ కార్యక్రమంలో జెసిఎస్ ఇన్చార్జ్ పార్నపల్లి కిషోర్ ,కౌన్సిలర్ కోడి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం

### టిడిపి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం - ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలం, పరిధిలో పొడదుర్తి గ్రామ పంచాయతీలోని పి. కొత్తపల్లి గ్రామములోని ఎంపీపీ స్కూల్,అంగన్వాడి స్కూల్,నందు పొడదుర్తి సర్పంచ్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యములో కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ మరియు కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి స్వచ్ఛతహీ సేవ కార్యక్రమములో భాగంగా చెట్లను నాటారు. అనంతరం పొడదుర్తి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని కొనియాడారు. చెట్లను రక్షిస్తేనే మనకు భవిష్యత్తు వుంటుంది అని, ప్రతి ఒక్కరూ కూడా చెట్లను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటేనే మనం ఆరోగ్యంగా వుండగలమని, మన ఇండ్లు, మన వీధి, మన పల్లె ఇలా అనుకొని ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకొని పరిశుభ్రంగా వుంచుకుంటే దేశం అంతా కూడా ఆరోగ్యంగా ఉంటుంది అని తెలియజేశారు. అలాగే గ్రామములో సేకరించే చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేసి ఉపాధి కూడా పొందవచ్చు అని తెలియజేశారు. కడప జిల్లా పరిధిలో ప్రభుత్వం ఆధ్వర్యములో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి. మాట్లాడుతూ అదేవిధంగా ఉపాధి హామీ కింద దాదాపు 16 కోట్ల రూపాయలను కలెక్టర్ నియోజకవర్గానికి నిధులను విడుదల చేయించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఎన్నికల హామీల లో భాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు నిరుద్యోగ సమస్యను అరికట్టే చర్యలలో భాగంగా మెగా డీఎస్సీ, పెంచిన పింఛన్లు, ప్రతినెల ఒకటవ తారీఖునే ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడం, .పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించడం అన్నా క్యాంటీన్లు నెలకొల్పడం. ముఖ్యంగా రైతులకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందన్నారు.కమలాపురం



నియోజకవర్గం నికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసినప్పుడు మీ నియోజకవర్గానికి కావలసిన వాటన్నిటి వివరాలను తెలియజేయండి అని అన్నారు.పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభం అయింది అన్నారు.విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో వుండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రి లాగా ప్రజలను కాపాడుకున్నారు చంద్రబాబు అని తెలియజేశారు అలాగేఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు పోడదుర్తి గ్రామ పంచాయతీకి రోడ్ల కోసం 5 లక్షలు జిల్లా కలెక్టర్ కేటాయించారు.పొడదుర్తి గ్రామానికి చెందిన మహిళకు ఇండ్లు మంజూరు పత్రాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆ గ్రామ టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.